


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 21-08-2021 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 293 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## అమరుల త్యాగాన్ని స్మరించడమే మొహర్రం

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి




అమరావతి : ఇస్లాం మత పునరుజ్జీవానికి ప్రాణం పోసిన అమరుల త్యాగాన్ని స్మరించడమే మొహర్రం అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మొహర్రం పండుగను పురస్కరించుకుని ట్విటర్ వేదికగా ఆయన స్పందిస్తూ.. " ఇస్లాం మత పునరుజ్జీవానికి ప్రాణం పోసిన అమరుల త్యాగాన్ని స్మరించడమే మొహర్రం. పవిత్ర యుద్ధంలో వీర మరణం పొందిన ఇమాం హుస్సేన్ త్యాగం వెలకట్టలేనిది. ఈ పవిత్రమైన సంతాప దినాలు(పీర్ల పండుగ) రాష్ట్రంలో హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. ఇస్లాం మత పునరుజ్జీవానికి ప్రాణం పోసిన అమరుల త్యాగాన్ని స్మరించడమే మొహర్రం. పవిత్ర యుద్ధంలో వీర మరణం పొందిన ఇమాం హుస్సేన్ త్యాగం వెలకట్టలేనిది. ఈ పవిత్రమైన సంతాప దినాలు(పీర్ల పండుగ) రాష్ట్రంలో హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయి.

## ఏపీలో కొత్తగా 1,435 కరోనా కేసులు...



అమరావతి: రాష్ట్రంలో గడిచిన 24 గంటల్లో కొత్తగా 1,435 కరోనా కేసులు నమోదు కాగా, వైరస్ ప్రభావంతో 6గురు మృతి చెందారు. తాజాగా 1,695 మంది కరోనా బాధితులు కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 19,70,864మంది బాధితులు కోలుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 15,472 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఈ మహమ్మారి బారినపడి మొత్తం రాష్ట్రంలో 13,702మంది ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 2,59,72,539 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ శుక్రవారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది.

## విధ్వంసక శక్తుల ఆధిపత్యం శాశ్వతం కాదు..!

### అఫ్గానిస్థాన్ పరిణామాలపై మోదీ పరోక్ష స్పందన



దిల్లీ: విధ్వంసక శక్తులు, తీవ్రవాద భావజాలంతో రాజ్యాలను పాలించే వారు వారి ఆధిపత్యాన్ని కొంతకాలం మాత్రమే చలాయించ గలరని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అలాంటివారు మానవజాతిని ఎన్నటికీ అణచి వేయలేరని.. అందుకే వారి ఉనికి శాశ్వతం కాదని స్పష్టం చేశారు. గుజరాత్‌లోని సోమ్‌నాథ్ ఆలయంలో జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన సమయంలో ప్రధాని మోదీ ఈ విధంగా మాట్లాడారు.

'సోమ్‌నాథ్ ఆలయం ఎన్నోసార్లు విధ్వంసానికి గురయ్యింది. విగ్రహాలను కూడా చాలా సార్లు అపవిత్రం చేశారు. ఆలయ ఉనికిని నాశనం చేసే ప్రయత్నాలు జరిగాయి. కానీ, ఇలా దాడులు జరిగిన ప్రతిసారీ సోమ్‌నాథ్ ఆలయం మరింత వైభవాన్ని సాధించింది. ఇది ఎంతో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తోంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గతంలో సోమ్‌నాథ్ ఆలయం ధ్వంసం చేసిన విషయం వాస్తవమని.. ప్రస్తుతం కూడా ఇదే విధంగా జరుగుతుండడం కూడా నిజమని అన్నారు. ఇక 2013లో ప్రపంచ పర్యాటకంలో 65 స్థానంలో ఉన్న భారత్.. 2019 నాటికి 34వ స్థానానికి చేరుకున్న విషయాన్ని ప్రధాని మోదీ గుర్తుచేశారు. అయితే, అఫ్గనిస్థాన్‌లో తాలిబన్లు మళ్లీ అరాచకం మొదలు పెట్టారని వస్తోన్న వార్తల నేపథ్యంలో విధ్వంసక శక్తులపై ప్రధాని మోదీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఇదిలాఉంటే, అఫ్గానిస్థాన్‌లో తాలిబన్లు మళ్లీ అరాచకం మొదలు పెట్టినట్లు అంతర్జాతీయ వార్తా సంస్థలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా తమకు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తోన్న వారిపై కాల్పులకు తెగబడుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా మహిళలు స్వేచ్ఛగా బయటకు వచ్చి.. వారి విధులు నిర్వర్తించకుండా అడ్డుపడుతున్నారనే నివేదికలు వస్తున్నాయి. ఇలా అఫ్గాన్ ప్రజలపై తాలిబన్ల అరాచకాలు మళ్లీ మొదలైనట్లు వస్తోన్న వార్తలపై ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా అక్కడ అఫ్గాన్‌లో ఆకలి కేకలు తప్పవని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. కనీసం కోటి మందికిపైగా ఆకలి బాధను ఎదుర్కొంటారని అంచనావేసింది.

## దిశా యాప్‌తో బాధితురాలిని రక్షించాం




### మంత్రి బొత్స సత్యనారాయణ

విజయనగరం: పూసపాటిరేగ మండలం చౌడవాడ గ్రామంలో ప్రియుడు పెట్రోలు దాడిలో గాయపడిన బాధితురాలిని ఏపీ మంత్రులు పుష్పశ్రీవాణి, బొత్స సత్యనారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ.. బాధితురాలికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. దిశా యాప్ ద్వారా పోలీసులు బాధితురాలిని రక్షించారని వెల్లడించారు. ఇలాంటి ఘటనల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.కాగా హత్యాయత్నం చేసిన నిందితుడిని అరెస్ట్ చేశామని ఎస్పీ దీపికా పాటిల్ వెల్లడించారు. దిశ యాప్ సమాచారంతో బాధితురాలిని వెంటనే ఆస్పత్రికి తరలించామని బాధితురాలికి ఎలాంటి ప్రాణాపాయం లేదని తెలిపారు. వారం రోజుల్లో ఛార్జ్‌షీట్ వేస్తామని, నిందితుడికి సహకరించిన వారిపై కూడా కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. మహిళల భద్రత విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.

## సంప్రదాయ రీతిలో గీతం 12వ స్నాతకోత్సవం

### - 3463 మందికి గీతం స్నాతకోత్తర పట్టాలు - 32 మందికి బంగారు పతకాలు




విశాఖపట్న : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవాన్ని శుక్రవారం సంప్రదాయ రీతిలో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ వర్చ్యువల్ మరియు భౌతిక హజరుతో నిర్వహించారు. పిహెచ్‌డి అవార్డు గ్రహీతలతో పాటు పలువురు బంగారు పతక గ్రహీతలు స్వయంగా స్నాతకోత్సవానికి హజరై ముఖ్యఅతిధి పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ బయోటెక్నాలజీ మరియు జన్యు శాస్త్రవేత్త, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) మాజీ ఛైర్మన్ గీతం ఛాన్సలర్ డాక్టర్ వీరేంద్ర సింగ్ చౌహాన్ చేతుల మీరుగా తమ స్నాతకోత్స పట్టాలను అందుకున్నారు. ఉత్తమ పరిశోధకునిగా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ డి.శివప్రసాద్ అవార్డు అందుకోగా, ఉత్తమ సిద్ధాంత వ్యాసంగా (పిహెచ్‌డి) గీతం నుంచి పరిశోధన జరిపిన టెక్కలి ఆదిత్యా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాపట్ల బాధ్యత కూడా ఉంటుందని గుర్తు పెట్టుకోవాలన్నారు. వాతావరణ మార్పులకు, ప్రస్తుత కరోనా వైరస్ వ్యాప్తికి మానవ స్వయంకృతాపరాధం కారణమన్నారు. 1960 సంవత్సరం నుంచి వైరస్‌లు ప్రతి 10 సంవత్సరాలకు పునరావృతం అవుతున్నాయని ప్రస్తుత ముప్పునుంచి బయట తరువాయి 2లో..



## ఏపీలో మరోసారి నైట్ కర్ఫ్యూ పొడిగింపు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా నేపథ్యంలో మరోసారి నైట్ కర్ఫ్యూ పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులను జారీచేసింది. కాగా, అర్ధరాత్రి 11 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు కర్ఫ్యూ ఆంక్షలు అమలులో ఉంటాయని తాజా ఉత్తర్వులలో పేర్కొంది. సెప్టెంబర్ 4 వరకు నైట్ కర్ఫ్యూ కొనసాగుతుందని తెలిపింది. కాగా, ఏపీలో రోజువారి కరోనా కేసులు క్రమంగా తగ్గుముఖం పడుతున్న విషయం తెలిసిందే.




## రమ్య హత్య ఘటన ఇప్పటికీ కలచి వేస్తోంది



గుంటూరు : ప్రేమోన్మాది దాడిలో ప్రాణాలు కోల్పోయిన బీటెక్ విద్యార్థిని కుటుం బాన్ని హోంమంత్రి సుచరిత పరామర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన ఇంటి స్థలం పత్రాలను గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. " రమ్య హత్య ఘటన ఇప్పటికీ కలచి వేస్తోంది. కాలేజీల్లో విద్యార్థులకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహిస్తాం. రమ్య ఘటన జరిగిన 24 గంటలు గడవకముందే నిందితుడిని అరెస్టు చేశాం. ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రావాల్సిన బెనిఫిట్స్ అన్ని అందిస్తున్నాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన పది లక్షల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందించాం. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తాం. చట్ట ప్రకారం రావాల్సిన పరిహారంలో ఇప్పటికే నాలుగున్నర లక్షలకు సంబంధించిన చెక్కులు అందించాం. ఇప్పుడు ఇంటి స్థలానికి సంబంధించి పట్టాను పంపిణీ చేశాం. యువత సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇప్పటికే దిశ యాప్‌ను తరువాయి 2లో..

# సంప్రదాయ రీతిలో గీతం 12వ స్నాతకోత్సవం







ప్రొ వైస్-ఛాన్సలర్‌లు డాక్టర్ సి.వి.రావు, ప్రొఫెసర్ జయశంకర్‌వరియార్, ప్రొఫెసర్ శివప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, విశ్వవిద్యాలయం అకడమిక్ డీన్‌లు, డైరక్టర్లు సంప్రదాయంగా నిర్వహించిన స్నాతకోత్సవ నడకలో (అకడమిక్ ప్రొసెషన్) లో పాల్గొన్నారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, గీతం కార్యదర్శి భరద్వాజ్, డాక్టర్ రవిరాజు, హంస కె.మెహది తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ప్రాంగణం నుంచి 2020-21 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, లా, ఇంటర్నేషనల్ బిజినెస్, ఎంబిఎ, బిబిఎమ్, బికామ్ వంటి కోర్సులు పూర్తి చేసిన 3379 మంది పట్టభద్రులకు, స్నాతకోత్తర డిగ్రీలను, 84 మంది పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్‌లను (పిహెచ్‌డి), 32 మంది విద్యార్థులకు అత్యుత్తమ ప్రతిభను కనబరిచినందుకు బంగారు



పతకాలను స్నాతకోత్సవంలో వర్చ్యువల్‌గా ప్రకటించారు.లజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇసిఇ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.శిరీష్ కుమార్ అవార్డు అందుకున్నారు.

గీతం ఛాన్సలర్ డాక్టర్ వీరేంద్ర సింగ్ చౌహాన్ మాట్లాడుతూ విద్యావంతుల లక్ష్యం ఉద్యోగ సాధన ఒక్కటే కాదని సమాజం

పడటమే కాక భవిష్యత్తులో ఈ తరహ మహమ్మారి తిరిగి మానవాళిని కబళించకుండా యువ పరిశోధకులు దృష్టి సారించాలన్నారు. భవిష్య తరాలకు సురక్షిత వాతావరణాన్ని అందించాల్సిన భాద్యత ప్రస్తుత తరం పై ఉందన్నారు. గాంధీ మార్గంలో నిస్వార్ధంగా ప్రతి ఒక్కరు సమజ హితం కోసం పనిచేయాలన్నారు.

**గీతం వైద్య కళాశాలలో కొత్తగా పి.జి.కోర్సులు :**

గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ గీతం ద్వారా అందిస్తున్న 245 యుజి, పిజి మరియు పిహెచ్‌డి కోర్సులలో దాదాపు 23వేల మంది విద్యార్ధులు వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారని తెలిపారు. గీతం ద్వారా గత ఏడాది 3వేల మందికి పైగా విద్యార్ధులకు ఉద్యోగావకాశాలు లభించాయని తెలిపారు. కరోనా సమయంలో ఎదురైన సవాళ్ళను అద్యయనం చేసి గీతం సరికొత్త బోధనా విధానాలను రూపొందించుకుందని వెల్లడించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయనికి అనుబంధంగా గల వైద్య కళాశాల (జిమ్‌సర్ )లో 2021-22 విద్యా సవత్సరం నుంచి 14 పి.జి కోర్సులను ప్రారంభించడానికి ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అనుమతి ఇచ్చిందని తెలిపారు. గీతంలో కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీని నెలకొల్పామని రేపటి తరం నాయకత్వలక్షణాలు ఉన్నవారిని తయారు చేయాలన్నది లక్ష్యం అన్నారు. గీతం కొత్తగా ఫిజియోథెరిపీ విభాగాన్ని నెలకొల్పామని వెల్లడించారు. యువ పరిశోధకులను ప్రోత్సహించడానికి గీతం సీడ్ గ్రాంట్ పేరిట ప్రత్యేక నిధుల కేటాయింపు చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేక ప్రణాళిక రూపొందించామన్నారు. కరోనా సమయంలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటూ మిశ్రమ బోధన విధానాన్ని సమర్ధంగా అమలు చేసామని తెలిపారు. గీతం స్నాతకోత్సవంలో

## గైర్హాజరుపై వివరణ ఇవ్వకుంటే చర్యలు

*- జివిఎంసి అదనపు కమిషనర్ ఎ.వి.రమణి*

విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ట్యాక్స్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎన్. సందీప్ అధికారుల అనుమతి లేకుండా సెలవు పెట్టి, ఫిబ్రవరి- 2017 నుండి నేటి వరకు విధులకు గైర్హాజరైనందున సి.సి.రూల్.1996 ప్రకారం వివరణ కోరుతూ అతనికి చార్జి మెమోను, అతను సర్వీసులో ఉండగా ఇచ్చిన చిరునామాకు రిజిస్టర్ పోస్టు పంపడమైనది. ఎన్. సందీప్ అనే వ్యక్తి ఆ ప్రాంతంలో లేడని పోస్ట్ ఆఫీస్ వారు ఆ రిజిస్టర్ పోస్టును జివిఎంసికి తిరిగి పంపి నందున, ఆ ప్రాంతంలో ఆ పేరు గల వ్యక్తులు ఎవరూ నివసించడం లేదని రెవిన్యూ ఇన్స్పెక్టర్ తేది.05.08.2021న నివేదిక ఇచ్చారని, ఎన్.సందీప్ అనే వ్యక్తి యొక్క చిరునామా లేనందున, వివరణ కోరే అవకాశం లేనందున, ట్యాక్స్ కలెక్టర్ నుండి ఎటువంటి స్పందన లేనందున ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం విధుల నుండి ఎందుకు తప్పించ కూడదో వివరణ ఇవ్వాల్సిందిగా ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనదని, ఈ ప్రకటన వెలువడిన 15 దినములలో వివరణ ఇవ్వని ఎడల, ఈ కార్యాలయంలో విధులు నిర్వర్తించడంకు అయిష్టమని భావించి, పైన తెలిపిన విధంగా చర్యలు తీసుకోబడునని అదనపు కమిషనర్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## రహస్య జీవోలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన తెదేపా

విజయవాడ: జీవోల ఆఫ్ లైన్ వ్యవహారంపై తెలుగుదేశం పార్టీ గవర్నర్‌కు ఫిర్యాదు చేసింది. వెంటనే జోక్యం చేసుకుని జీవోలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని కోరారు. గవర్నర్‌తో భేటీ అనంతరం తెదేపా నేత వర్లరామయ్య మీడియాతో మాట్లాడుతూ... రాత్రిపూట రహస్య జీవోలు విడుదల చేస్తున్నారని, వారం రోజుల్లో ప్రభుత్వం ఆదేశాలను వెనక్కితీసుకోని పక్షంలో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం బ్లాంక్ జీవోలు ఇచ్చేందుకు వీలు లేదన్నారు. బ్లాంక్ జీవోలపై ఫిర్యాదు చేయగానే ఆన్‌లైన్‌లో జీవోలు తీసేశారని మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆరోపిం



చారు. ప్రజలకు వాస్తవాలు చెప్పేందుకు ప్రభుత్వం భయపడుతోందని విమర్శించారు.

## మహిళలపై అరాచకాలకు కేరాఫ్‌గా ఏపీ : లోకేశ్



అమరావతి: మహిళలపై అరాచకాలకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ విమర్శించారు. గుంటూరులో మూరు?డి దాడికి మొన్న రమ్య నేలకొరిగితే..నిన్న గుంటూరు జిల్లా రాజుపాలెంలో చిన్నారి అఘాయిత్యానికి గురైందన్నారు. ఇవాళ విజయనగరం జిల్లా చౌడవాడలో ఉన్మాది పెట్రోల్ పోసి యువతిని తగులబెట్టాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వరుసగా అమానవీయ ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వంలో చలనం లేదని లోకేశ్ మండిపడ్డారు. సీఎం ఇంటికి సమీపంలో ఉన్నవారూ అత్యాచారానికి గురయ్యారని ఆరోపించారు. వైకాపా పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్కరికీ భద్రతలేదని, భయం భయంగా బతుకుతున్నారని దుయ్యబట్టారు. లేని ఆ దిశ చట్టం...రక్షించలేని దిశయాప్ పేరుతో ప్రచారం చేయడం సిగ్గు చేటని విమర్శించారు. నిందితుల్ని పట్టుకుని శిక్షించడంలో ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఆడపిల్లల ఉసురు తగిలితే వైకాపాకు, ఈ రాష్ట్రానికి మంచిది కాదని లోకేశ్ హితవు పలికారు.

## కొత్త కేసులు, రికవరీలు..36 వేలు

*97.54 శాతానికి చేరిన రికవరీ రేటు*

దిల్లీ: దేశంలో కరోనా వ్యాప్తిలో హెచ్చుతగ్గులు కొనసాగుతున్నాయి. అయితే, ఇటీవల కాలంలో క్రియాశీల రేటు, రికవరీ రేటు మెరుగ్గా ఉండటం ఊరటనిస్తోంది. నిన్న 36 వేల కేసులు.. 500కు పైగా మరణాలు సంభవించాయని శుక్రవారం కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది.

తాజాగా 18,86,271 మందికి కొవిడ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా.. 36,571 మందికి వైరస్ సోకినట్లు తేలింది. ఒక్క కేరళలోనే 20వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. 24 గంటల వ్యవధిలో 540 మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో, మొత్తం కేసులు 3.23 కోట్లకు చేరగా.. 4,33,589 మంది మృత్యుఒడికి చేరుకున్నారు. ప్రస్తుతం 3.63లక్షల మంది కొవిడ్‌తో బాధపడుతున్నారు. క్రియాశీల రేటు 1.12 శాతానికి తగ్గగా.. రికవరీ రేటు 97.54 శాతానికి చేరింది. నిన్న ఒక్కరోజే 36 వేల మంది కోలుకోగా.. మొత్తంగా వైరస్‌ను జయించినవారి సంఖ్య 3.15 కోట్లుగా ఉంది.

57 కోట్ల టీకా డోసుల పంపిణీ: జనవరి 16న ప్రారంభమైన కరోనా టీకా కార్యక్రమం ఈ మధ్య వేగం పుంజుకుంది. ఇప్పటి వరకు పంపిణీ అయిన డోసుల సంఖ్య 57 కోట్ల మార్కును దాటింది. నిన్న 54.7లక్షల మంది టీకా వేయించుకున్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## రమ్య హత్య ఘటన ఇప్పటికీ కలచి వేస్తోంది

40 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు. మూడున్నర లక్షల మంది దిశ యాప్‌ను ఉపయోగించారు. ఎక్కడైనా మహిళలకు ఇబ్బంది ఏర్పడితే దిశ యాప్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వండి" అని అన్నారు.

## చేపల చెరువులో దేవతామూర్తుల విగ్రహాలు లభ్యం



పాకాల: చేపల చెరువులో దేవాతామూర్తుల విగ్రహాలు బయటపడిన ఘటన కలకలం రేపింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విగ్రహాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. చిత్తూరు జిల్లా పాకాల మండలం పెద్దగోర్పాడు గ్రామంలోని బావిరాగన్న చెరువులో నీటిని బయటకు తోడుతుండగా విగ్రహాలు కనిపించాయి. సమాచారం తెలుసుకున్న పాకాల పోలీసులు చెరువు వద్దకు చేరుకుని విగ్రహాలను స్వాధీనం చేసుకున్నారు. కంచుతో తయారు చేసిన 3 అడుగుల విష్ణుమూర్తి, శివలింగం విగ్రహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గుర్తు తెలియని దుండగులు విగ్రహాలను అపహరించి చెరువులో పడేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. తహశీల్దార్ సమక్షంలో వివరాలు నమోదు చేసి విగ్రహాలను ట్రెజరీకి తరలించనున్నారు. పురావస్తుశాఖ అధికారులకు కూడా సమాచారం అందించామని పాకాల పోలీసులు తెలిపారు.

### పెళ్లి చేసుకుంటానని చెప్పి.. యువతిపై పెట్రోల్ పోసి..

## పూసపాటిరేగలో దారుణం



విజయనగరం : పూసపాటిరేగ మండలం చౌడువాడలో దారుణం చోటుచేసుకుంది. ఓ కిరాతకుడు యువతిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అడ్డుకోబోయిన యువతి అక్క, అమె కుమారుడికి కూడా మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనలో గాయపడిన ముగ్గురు బాధితులను విజయనగరం జిల్లా ఆస్పత్రికి తరలించారు. నిందితుడిని నరవకు చెందిన రాంబాబుగా గుర్తించారు.

ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. రాంబాబు, ఆ యువతి గత కొన్ని రోజులుగా ప్రేమించుకుంటున్నారు. ఇరు కుటుంబాలు కూడా వీరి పెళ్లికి అంగీకరించాయి. అయితే ఇటీవల ఆ యువతి వేరే యువకుడితో మాట్లాడుతోందంటూ రాంబాబు పెళ్లి రద్దు చేసుకున్నాడు. ఈ నేపథ్యంలోనే ఇరు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. నిన్న రాత్రి రెండు కుటుంబాలను పిలిచి పోలీసులు రాజీ కుదిర్చారు. పోలీసుల సూచనతో వివాహం చేసుకునేందుకు యువకుడు అంగీకరించాడు. ఆ తర్వాత నిన్న అర్ధరాత్రి సమయంలో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలిని పరామర్శించిన మంత్రులు, ఉన్నతాధికారులు చౌడువాడ బాధితురాలిని కలెక్టర్ సూర్యకుమారి, ఎస్పీ దీపికా పాటిల్ పరామర్శించారు. హత్యాయత్నం చేసిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారం రోజుల్లో ఛార్జిషీట్ దాఖలు చేస్తామన్నారు. బాధితురాలికి ఎలాంటి ప్రాణాపాయం లేదని ఎస్పీ దీపికా పాటిల్ వెల్లడించారు. మహిళల భద్రత విషయంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మరోవైపు మంత్రులు పుష్పశ్రీవాణి, బొత్స సత్యనారాయణ బాధితురాలిని పరామర్శించారు.

## తాలిబన్ల కంటే ప్రమాదకారులున్నారు

*వారిని వేటాడేందుకే అఫ్గాన్ నుంచి వైదొలిగాం: బైడెన్*



వాషింగ్టన్: తాలిబన్ల కంటే ప్రమాదకర శక్తులు ఉన్నాయని, వాటిని నియంత్రించడానికే తాము అఫ్గానిస్థాన్ నుంచి వైదొలిగామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు. అఫ్గాన్ నుంచి సేనలను ఉపసంహరించుకోవడాన్ని ఆయన పూర్తిగా సమర్థించుకున్నారు. ఎక్కడ ముప్పు ఉందో అక్కడ దృష్టి పెట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. సిరియా, తూర్పు ఆఫ్రికా దేశాల్లో అల్‌ఖైదా, ఐసిస్‌లు ప్రాబల్యం పెంచుకున్నాయని, వాటికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరముందని అన్నారు. కాబుల్‌ను తాలిబన్లు వేగంగా చేజిక్కించుకోవడంపై బైడెన్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అమెరికాకు 30 వేల మంది అఫ్గాన్ శరణార్థులు! అమెరికా దాదాపు 30 వేల మంది అఫ్గాన్ శరణార్థులకు ఆశ్రయమివ్వనుంది. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. గత 20 సంవత్సరాలుగా అఫ్గాన్‌లోని అమెరికా సేనలకు దుబాసీలుగా, ఇన్‌ఫార్మర్లుగా వ్యవహరించిన వారందరికీ ఆశ్రయం కల్పించేందుకు అగ్రరాజ్యం కసరత్తు చేస్తోంది.

**ఆయుధాలపై నిషేధం**

అఫ్గాన్‌లో తాలిబన్లు అధికారం హస్తగతం చేసుకోవడంతో అమెరికా ఆ దేశానికి ఆయుధాలు అమ్మకూడదని నిర్ణయించింది. ఈ మేరకు నిషేధం విధిస్తూ బైడెన్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**ఆలస్యమైతే తాలిబన్లు చంపేస్తారు!**

గత రెండు దశాబ్దాలుగా అఫ్గానిస్థాన్‌లో అమెరికా, నాటో సేనలకు సాయం చేసిన స్థానికులు ఇప్పుడు భయంతో వణికిపోతున్నారు. గత రెండు రోజుల్లో తమ సైన్యంతో కలిసి పనిచేసిన ఐదుగురు అఫ్గాన్ అనువాదకులను తాలిబన్లు చంపేశారని అమెరికా ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇంటింటికి వెళ్లి అమెరికా సేనలతో, అఫ్గాన్ ప్రభుత్వంతో సఖ్యతగా మెలిగిన వారిని గుర్తించే ప్రక్రియను తాలిబన్లు ప్రారంభించారు. దీంతో తొందరగా అమెరికా తరలించాలని, ఆలస్యమైతే తమ ప్రాణాలకే ముప్పు అని అఫ్గాన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లి వచ్చే నెలలో న్యూయార్క్‌లో జరగనున్న ఐరాస సర్వసభ్య సమావేశాలకు నాయకులు ఎవరూ రాకూడదని అమెరికా ప్రభుత్వం అన్ని దేశాలను కోరింది. కరోనా దృష్ట్యా దీన్ని పాటించాలని విజ్ఞప్తి చేసింది.

## ప్రజలకు వరలక్ష్మీవ్రత శుభాకాంక్షలు : సీఎం జగన్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ట్విటర్ వేదికగా ఆయన స్పందిస్తూ.. " ఈ శుభ శ్రావణ మాసంలో, ప్రజలంతా భక్తి శ్రద్ధలతో శ్రీవరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించి, అమ్మవారి ఆశీస్సులు పొందాలి. లక్ష్మీదేవి అనుగ్రహంతో అందరికీ సకల సౌభాగ్యాలూ లభించాలని కోరుతూ వరలక్ష్మీవ్రత శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.

## ప్రమాదవశాత్తు లో ఉన్న భీరం పాఠశాల విషయం పై

### అరుకు ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ తో చర్చిస్తున్న

### ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య శాఖ జిల్లా సహాయ కార్యదర్శి రాధాకృష్ణ



పాడేరు : హుకుంపేట మండలం బీరం ప్రాథమిక పాఠశాల ప్రమాదవశాత్తులో ఉన్న భవనాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నూతన భవనం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఆదివాసీ మారుమూల ప్రాంతాలలో ఆధార్ ఈ కేవైసీ కోసం ఆదివాసులు ఆధార్ కేంద్రాల చుట్టూ తిరిగి అనేక కష్టాలు పడుతున్నారని, ఆధార్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, మరియు గోమంగి పంచాయితీలో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని, అరకు ఎమ్మెల్యే గారితో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెదబయలు మండల నాయకులు కొమ్మ అనంత పద్మనాభం, ఎన్ ఇంజేరి మాజీ సర్పంచ్ కామేశ్వరరావు, గోమంగి మండల సాధన సమితి నాయకులు ఆర్ కళ్యాణం తదితరులు పాల్గొనడం జరిగింది.

## ట్రై సైకిల్ అందజేసిన అరకు ఎంపీ మాధవి



కొయ్యూరు : కొయ్యూరు మండలం శరభన్నపాలెం గ్రామంలో జికేవీధి మండలం రింతడ గ్రామాన్నికి చెందిన వంతల కామేశ్వర రావు ఆనారోగ్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న అరకు ఎంపీ గొడ్డేటి మాధవి అతన్ని పిలిచింది శుక్రవారం ట్రై సైకిల్ అందజేసి మనోధైర్యం కల్పించారు. ఇకపై ఎటువంటి అవసరం ఉన్న ఆమె దృష్టికి తీసుకు రావాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా ఎంపీమాట్లాడుతూ పాడేరు డివిజన్ పరిధిలోని 11 మండలాలలో ఎవరికైనా ట్రై సైకిల్, వీల్ చైర్స్ అవసరం అయితే 9381558327 ఈ నెంబర్‌కి సంప్రదించాలని కోరారు.

### యలమంచిలి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, జననేత

## సుందరపు విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

### విజయ్‌కుమార్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆయన చేసిన సేవలను కొనియాడిన ప్రముఖ న్యాయవాది జె.సి.రామకృష్ణ ఆయన సతీమణి జల్లూరి వెంకట రాజ్యలక్ష్మి దంపతులు



విశాఖపట్నం : జనసేన పార్టీ అధికార ప్రతినిధి, ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి యలమంచిలి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, జన నేత సుందరపు విజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రముఖ న్యాయవాది జె.సి.రామకృష్ణ ఆయన సతీమణి న్యాయవాది మరియు కొత్తూరు గ్రామ ఉప సర్పంచ్ జల్లూరి వెంకట రాజ్యలక్ష్మిలు విజయ్ కుమార్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువ కప్పి సన్మానం చేసి ఆయన సేవలు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కొత్తూరు గ్రామ నాయకుడు కోన తిరుమల రావు(బాబీ) యలమంచిలి నియోజకవర్గంలో పలువురు నాయకులు అధిక సంఖ్యలో వచ్చి సుందరపు విజయ్ కుమార్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## విస్తారక్ యోజన కార్యక్రమం



భీమునిపట్నం : భారతీయ జనతాపార్టీ మండల విస్తారక్ యోజన కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర యాదవ్ భీమిలి అర్బన్ మండలం మూడు డివిజన్లో పర్యటించినట్లు మూడో డివిజన్ అధ్యక్షురాలు కంటుభుక్త సునీత తెలియజేశారు. ఈ మండల విస్తారక్ పర్యటనలో విస్తారిక్ గా విచ్చేసిన దామోదర్ యాదవ్ శుక్రవారం శనివారం మూడు నాలుగు డివిజన్ల పరిస్థితులను తెలుసుకొని జిల్లా పార్టీకు తెలియజేస్తారు ముందుగా గాడు వీధిలో ఉన్న పార్టీ కార్యాలయంలో కార్యవర్గాన్ని సమావేశ పరచి సమీక్ష జరిపారు, తరువాత పెద్ద బజార్లో ఉన్నటువంటి రేషన్ డిపోను సందర్శించి పరిశీలించి అక్కడినుండి పోలీసు స్టేషన్ కు వెళ్లి సిఐ తో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు, ఈ విస్తారక్ పర్యటనలో జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి, మూడో డివిజన్ ప్రధాన కార్యదర్శి బోర అశోక్ కుమార్, ఉపాధ్యక్షురాలు పోలుబోతు విజయ, కార్యదర్శులు తీగల ప్రభాకర్ రావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు నల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## గ్రోత్చిఎల్లిఖ్లట్ ల్లీర్లీటౌళక్ష్మ

కొయ్యూరు : కొయ్యూరు మండలంలో రెండో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీదేవి వ్రతాలను భక్తులు వైభవంగా నిర్వహించారు. నూతన దంపతులు ఆలయాలకు వెళ్ళి పూజలు చేయించుకున్నారు. శుక్రవారం నాడు లక్ష్మీదేవి పూజ చేస్తే ఆ కుటుంబానికి అంతా శుభమే జరుగుతుందని, శ్రావణ శుక్రవారం రోజున పూజలు చేసుకున్నారు.

## వర్షాలు కురుస్తుండటంతో జోరుగా వరినాట్లు



వరినాట్లు వేస్తున్న దృశ్యం

మాకవరపాలెం : అల్పపీడనం కారణంగా గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో రైతన్నలు బిజీగా మారారు. పల్లపు ప్రాంతాలతో పాటు మెట్ట ప్రాంతంలోనూ జోరుగా వరినాట్లు వేస్తున్నారు. దీంతో గ్రామాల్లో కూలీల కొరత అధికంగా ఉందని రైతులు చెబుతున్నారు. కూలీ పనులకు మహిళకు రూ.250, పురుషుడికి రూ.500 చొప్పున రోజుకు చెల్లిస్తున్నా చాలా చోట్ల కూలీలు దొరకడం లేదని చెబుతున్నారు. వ్యవసాయ రుణాలు సకాలంలో అందకపోవడంతో బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెట్టి సాగుకు సమాయత్తమయ్యామని పలువురు వాపోతున్నారు.

## అక్రమగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



అచ్యుతాపురం : అక్రమగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఎం ఉపేంద్ర తెలిపారు. శుక్రవారం మునగపాక మండలం నాగవరం గ్రామానికి చెందిన మొగ్గ సత్యం అక్రమగా మద్యం స్కూటి పై తరలిస్తుండగా దోసూరు దగ్గరలో అదుపులోకి తీసుకొని 180 మి.లీ ల 30 మద్యం బాటిల్‌లను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్‌పి సెట్ హిందీ ఎంట్రెన్స్ పరీక్షకు ఉచిత శిక్షణ

భీమునిపట్నం : ఎల్ పి సెట్ హిందీ ఎంట్రెన్స్ పరీక్షకు వచ్చే నెల 24 వ తేదీన ఆదర్శ హిందీ ప్రేమి మండలి భీమునిపట్నం ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు కె ఎస్ ఆర్ కృష్ణారావు తెలిపారు. సెప్టెంబర్ 1 నాటికి 19 సంవత్సరాలు వయస్సు పూర్తి గా ఉండి తెలిపారు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర భాష ప్రవీణ పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలని అన్నారు ఎంట్రన్స్ ఫీజు ఆన్ లైన్ ద్వారా రూ 600 చెల్లించాలని తెలిపారు అంతేకాకుండా అభ్యర్థి సంతకం చేసిన పాస్ పోర్ట్ సైజ్ ఫొటో తో ఆన్లైన్లో దరఖాస్తు చేయాలని కోరారు మరిన్ని వివరాలకు 898564419 సంప్రదించాలని ఆయన కోరారు.

### బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా లా అండ్ లీగల్ ఎఫైర్స్ డిపార్ట్‌మెంట్ కన్వీనర్‌గా న్యాయవాది కదిరి రాము



విశాఖపట్నం : బీజేపీవిశాఖ పార్లమెంట్ జిల్లా లా అండ్ లీగల్ ఎఫైర్స్ డిపార్ట్ మెంట్ కన్వీనర్ గా నగరానికి చెందిన న్యాయవాది కదిరి రాము నియమితులయ్యారు.ఈ మేరకు బిజెపి విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర రెడ్డి నియామక పత్రం అందజేశారు. కదిరి రాము విశాఖపట్నం లీగల్ సెల్ కో-కన్వీనర్ గాను, జిల్లా కార్యవర్గ సభ్యునిగాను,19వ వార్డు అధ్యక్షుని గాను సేవలందించారు. ఈ సందర్భంగా కదిరి రాము మాట్లాడుతూ, తన నియామకాన్ని చేపట్టిన బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర రెడ్డి,ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్,బిజెపి ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి విష్ణుకుమార్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కెవిఎస్ఎన్ ప్రసాద్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా న్యాయ సేవలతో పాటు,పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తానన్నారు.పార్టీ బలోపేతానికి, పటిష్టతకు పని చేస్తానన్నారు. పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు ప్రజా సంఘాల నాయకులు, న్యాయవాదులు, మేధావులు హర్షం వ్యక్తం చేశారు.

## కేర్ టేకర్ కుటుంబానికి అండగా గ్రంథాలయ కమిటీ



ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

గొలుగొండ : కేడిపేట అల్లూరి మైత్రి గ్రంథాలయంలో పనిచేస్తున్న కేర్ టేకర్ వంతు చినఅప్పారావు వారం క్రితం ఆనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపధ్యంలో ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకునేందుకు గ్రంథాలయ కమిటీ నిర్ణయం తీసుకుంది. దీంతో కొయ్యూరు సిఐ స్వామినాయుడు, కమిటీ సభ్యులు, అల్లూరి పూర్వ విద్యార్థులు సంఘం సంయుత్తంగా రూ.30, 832 ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కేడిపేట ఎస్సై సూర్య నారాయణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### శ్రీశ్రీశ్రీ కనక మహాలక్ష్మి తల్లి ఆలయ మండపంలో

## వరలక్ష్మి వ్రత పూజలు



విశాఖపట్నం : విశాఖపట్నం ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ కనక మహాలక్ష్మి తల్లి ప్రతి మంగళ వారం అష్టదళ స్వర్ణ పుష్పాలతో అర్చన జరుగు తుంది. శ్రావణమాసం రెండవ శుక్రవారం ఆలయంలో క్షీరాభిషేకం పంచామృత అభిషేకములు రకరకాల పూలతో అలంకరణ హెూమం, ఆలయ మండపంలో వరలక్ష్మి వ్రత పూజలు పూజలో పాల్గొన్న వారు సుమారుగా వంద మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు ఆ తల్లి దర్శనం కోసమే బారులు తీరి దర్శనం చేసుకున్నారు. ఎవరికైనా ఆలయానికి రావడానికి వీలు కానప్పుడు ఆన్‌లైన్‌లో ఆ తల్లిని చూసి తరించవచ్చు రూ.516లు అమ్మవారికి ఆన్‌లైన్‌లో రుసుము కట్టినచో వారి గోత్ర నామాలతో పూజలు చేసి తదుపరి ప్రసాదం కూడా పంపబడును. ఆలయ ఈవో జ్యోతి మాధవి తెలియజేశారు.

## ఘనంగా బ్రాహ్మణ సంక్షేమ దినోత్సవం



గాజువాక : తెలుగుదేశంపార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలిసారి బ్రాహ్మణ సంక్షేమ నిధిని 2014 ఆగష్టు 20న శాసన సభలో ప్రవేశపెట్టిన రోజును బ్రాహ్మణ సంక్షేమ దినోత్సవంగా జరుపుతున్నామని బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఆర్ బీ ఎస్ జాతీయ అధ్యక్షుడు వేమూరి ఆనంద సూర్య తెలిపారు. శుక్రవారం గాజువాక తెలుగుదేశం కార్యాలయం లో బ్రాహ్మణ సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద సూర్య మాట్లాడుతూ గత 6 సంవత్సరాల నుంచి తెలుగు దేశం పార్టీ కి అనుబంధంగా పని చేస్తున్న రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తెలుగుదేశం విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వేమూరి ఆనంద సూర్య ల ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంక్షేమ నిర్మాత చంద్రబాబు నాయుడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ నాయకులు అందుకూరి కిరణ్ శర్మ, నేమాని జగన్, కృష్ణ శర్మ, ప్రాణ మూర్తి, చిరంజీవి, సుబ్రమణ్యం, సామ్రాట్, రాంబాబు, శ్రీకాంత్ శర్మ పాల్గొన్నారు.

## సువర్ణ వస్త్రధారి రూపంలో

### కన్యకాపరమేశ్వరి



విశాఖపట్నం : పాత నగరం కురుపాం మార్కెట్ ప్రాంతంలో వున్న శ్రీ కన్యకా పర మేశ్వరి అమ్మవారి ఆలయం లో శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విషేశ పూజలు నిర్వహించినట్లు ఆలయ అధ్యక్ష కార్య దర్శులు శ్రీయుతులు పెనుగొండ వెంకట చంద్రశేఖర్, దోమా వెంకట బాలాజి కుమార్ తెలిపారు. ఆలయం గర్భ గుడిలో కన్యకా పర మేశ్వరి అమ్మవారి మూలవిరాట్ కు తెల్లవారు జామున ప్రత్యేక క్షీరాభిషేకం, అన్నిరకాల పండ్లరసములతో మరియు 108 రకాల ద్రవ్యములతో ప్రత్యేక అభిషేకం గావించి పిదప అమ్మవారికి సువర్ణ వస్త్రాలం కరణ, 108 బంగారు పుష్పముల తో మరియు వివిధ రకాల పుష్పములతో సుందరంగా అలంకరణ గావించి భక్తులకు దర్శనం కల్పించినట్లు తెలిపారు. భక్తజను లందరి సంక్షేమార్ధం వరలక్ష్మి వ్రతం ఆలయ అర్చకులు జేశిన ట్లు తెలిపారు. లికోవిడ్ ఆంక్షలు అమల వుతున్న ప్రస్తుత తరుణంలో భక్తుల భద్రత దృష్ట్యా ఈ సంవత్సరం మహిళ లచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించలేదని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో దేవాలయ సంఘ మహిళా విభాగం సభ్యులు లలితా సహస్రనామాలు, విష్ణు సహస్ర నామాలు, లక్ష్మీ దండకం పారాయణం జేశారు. భక్త జనావళికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులందరూ తమ తమ ఇళ్ళలోనే అమ్మవారి పూజానంతరం...

ఆలయంలో అమ్మవారి దర్శనానికి రావాలని సూచించిన విధంగా మాస్క్ లు ధరించి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సామాజిక దూరం పాటించే విధంగా చర్యలు తీసుకుని....

దర్శనం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

విజయభాను

## సంపాదకీయం

### సంస్కృతానికి అగ్రాసనం

కాకతీయ రాజుల్లో గణపతిదేవుడి తర్వాత కుతుబ్‌షాహీ కాలంలో కొంత కాలం మాత్రమే ఆంధ్ర ప్రాంతాలు ఏకఛత్రాధిపత్యం కింద ఉన్నాయి. ఆంధ్రభాషను మాట్లాడే ప్రజలందరినీ ఏకఛత్రం కిందకు తెచ్చిన మొదటి వారు కాకతీయులే. ఈ కాలంలోనే ఓరుగల్లుకు ఆంధ్రనగరి అని పేరు వచ్చింది.

కాకతీయులు ఆంధ్రప్రాంతాలను పాలిస్తూ ఆంధ్రాభిమానం కలిగి ఉన్నవారు సంస్కృత భాషను అభిమానించి, సంస్కృత భాషలో శాసనాలను వేయించారు. అప్పటికి ఉత్తరభారతం తురుష్కుల చేత ఆక్రమించబడింది. సంస్కృత సాహిత్యాన్ని ఆదరించేవారు కరువైనారు. అప్పుడు సంస్కృత భాష దక్షిణ దేశానికి వలస వచ్చింది. ఎందరో సంస్కృత కవి పండితులు దక్షిణ దేశ రాజులను ఆశ్రయిం చారు. అట్లా ఆదరించిన ప్రభువుల్లో కాకతీయులు అగ్రభాగాన కలరు. అగస్త్యుడు అనే గొప్ప సంస్కృత పం డితుడు ఓరుగల్లు అనే నగరం బయట పెద్ద ఆశ్రమాన్ని నిర్మించుకున్నాడు. అతని వద్ద ఎంతో మంది సంస్కృత విద్యార్థులు విద్యలను అభ్యసించేవారు.

అగస్త్యుడు స్వయంగా 74 సంస్కృత గ్రంథాలు రచించాడు. అతని కొడుకు నరసింహరుషి 'సిద్ధోద్వాహము' అనే సంస్కృత లఘు కావ్యాన్ని ఓరుగల్లు గుట్టపై, శిలలపై లిఖింపచేశాడు. 1968లో ఇది పుస్తకంగా వచ్చింది. అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు గొప్ప పండితుడు. విద్యానాథుడు అనే మరో పండితుడు 'ప్రతాపరుద్ర యశోభూషణ' అనే అలంకార శాస్త్ర గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథంలో ఉదాహరణలుగా ప్రతాపరుద్రుని శౌర్యపరాక్రమాలను వర్ణించే పద్యాలు ఉన్నాయి. మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు. రెండో ప్రతాపరుద్రుడు కూడా కవి. అతడు రుద్రదేవుడు అనే పేరుతో 'యయాతి చరిత్ర' అనే సంస్కృత నాటకాన్ని రచించాడు. ఇది ప్రసిద్ధ నాటకం. తెలుగులో భాస్కర కవి రచించిన రామాయణంలో కొన్ని భాగాలు రుద్రదేవుడు రచించాడు. ప్రతాపరుద్రుడే రుద్రదేవుడనే పేరుతో రచించాడని అంటారు. ఓరుగల్లుకు చెందిన గంగాదేవి బుక్కరాయల కుమారుడు కంపరాయలను వివాహం చేసుకొని అతడు మధురానగరాన్ని జయించిన ఇతివృత్తాన్ని తీసుకొని 'మధురా విజయం' అనే కావ్యాన్ని రచించింది. ఆమె అగస్త్యుని మేనల్లుడు విశ్వనాథుడు తనకు విద్యాగురువని పేర్కొన్నది. సంస్కృతంలో మహాకావ్యాన్ని రచించిన మొట్టమొదటి కవయిత్రి గంగాదేవి. ఈ కావ్యం క్రీ.శ. 1371-74 మధ్య (మధురా) విజయం రాయబడింది. ఆ తర్వాత రఘునాథ రాయల ఆస్థానంలో కవయిత్రులు సంస్కృత కావ్యాలు రాశారు.

మొత్తం సంస్కృత సాహిత్యంలోనే కావ్యరచన చేసిన మొట్టమొదటి కవయిత్రి ఓరుగల్లు వాసియైన గంగాదేవియే. గణపతిదేవుడి దగ్గర గురువుగా ఉన్న శివదేవయ్య 'పురుషార్థసారము', 'నీతిసారము', 'శివదేవధీమణి' అనే సంస్కృత గ్రంథాలను రచించాడు. తిక్కన సోమయాజి గణపతిదేవుడి ఆస్థానానికి వచ్చినప్పుడు శివదేవయ్యను చూసి.. 'ఈతడీశ్వరుడు గాని మనుజమాత్రుడు గాడు' అని ప్రస్తుతించాడు.

ఈ విధంగా ఎంతో సంస్కృత సాహిత్యం కాకతీయుల కాలంలో సృష్టించబడింది. స్వయంగా రాజులే సంస్కృత గ్రంథాలు రచించారు. ఈ విధంగా మీద కవయిత్రి రచించిన మహాకావ్యం రావడము, అనేకమంది సంస్కృత పండితులు కావ్యాలు, శాస్త్రగ్రంథాలు రచించటం తెలంగాణ గడ్డకే గర్వకారణం.

మొట్టమొదటి సారిగా లక్షణ గ్రంథాల్లో కృతి భర్త రాజును గూర్చి ఉదాహరణ శ్లోకాలుండటం ఇదే మొదలు. మొదటి రుద్రదేవుడు సంస్కృతంలో 'నీతిశాస్త్ర ముక్తావళి'అనే గ్రంథాన్ని రచించాడు.

# కలవరపెడుతోన్న 'బ్రేక్‌త్రూ' ఇన్‌ఫెక్షన్‌లు..!



దిల్లీ: కరోనా వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత వైరస్ బారినపడుతున్న (Breakthrough Infections) కేసుల సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతూనే ఉంది. భారత్‌లోనూ ఇప్పటివరకు దాదాపు 2.6లక్షల మందిలో బ్రేక్‌త్రూ ఇన్‌ఫెక్షన్‌లు బయటపడినట్లు కేంద్ర ప్రభుత్వ నివేదికలు వెల్లడిస్తున్నాయి. కేవలం ఒక్క కేరళ రాష్ట్రంలోనే ఇటువంటి కేసులు అధికంగా ఉండడం ప్రస్తుతం ఆందోళన కలిగిస్తోంది. అయినప్పటికీ అక్కడ కొత్త వేరియంట్ వెలుగు చూసిన దాఖలాలు లేవని జీనోమ్ సీక్వెన్సింగ్‌లో తేలినట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. రెండు డోసులు తీసుకున్న వారిలో బ్రేక్ త్రూ ఇన్‌ఫెక్షన్ బారినపడే అవకాశాలు తక్కువగానే ఉన్నాయని కేంద్ర ఆరోగ్యశాఖ వర్గాలు పేర్కొన్నాయి.

దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 56కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులను ప్రభుత్వం పంపిణీ చేసింది. వీటిలో 44కోట్ల మందికి తొలి డోసు అందించగా.. 12 కోట్ల మందికి రెండు మోతాదులు పూర్తయ్యాయి. ఇదే సమయంలో వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత వైరస్ బారినపడే అవకాశాలు, రీ-ఇన్‌ఫెక్షన్, వైరస్ ఉత్పరివర్తనాలతో పాటు కొత్త వేరియంట్లపై కేంద్ర ఆరోగ్యశాఖ నేతృత్వంలో ఏర్పాటైన ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమ్ సీక్వెన్సింగ్ కన్సార్టియం (%×చీూూజూ+%) ఎప్పటికప్పుడు అంచనా వేస్తోంది. ఇందులో భాగంగా వ్యాక్సిన్ తీసుకున్న మొత్తం జనాభాలో తొలి డోసు తీసుకున్న లక్షా 70వేల మందిలో కరోనా వైరస్ బయటపడినట్లు గుర్తించింది. ఇక రెండు డోసులు తీసుకున్న తర్వాత వైరస్ బారినపడిన వారి సంఖ్య 87వేలుగా ఉన్నట్లు పేర్కొంది. ఇలా బ్రేక్‌త్రూ ఇన్‌ఫెక్షన్‌లు పెరగడం కలవరపెట్టే అంశమే అయినప్పటికీ.. ప్రమాదం ఏమీ ఉండదని ఆరోగ్యరంగ నిపుణులు చెబుతున్నారు.

**కేరళలోనే అధికం..**

దేశవ్యాప్తంగా కరోనా వైరస్ తీవ్రత కాస్త అదుపులోనే ఉన్నప్పటికీ కేరళలో మాత్రం వైరస్ సంక్రమణ నియంత్రణలోకి రావడం లేదు. ఓవైపు వ్యాక్సినేషన్ ప్రక్రియ ముమ్మరంగానే సాగుతున్నా.. టీకా తీసుకున్న తర్వాత వైరస్ బారినపడుతున్న కేసుల సంఖ్య కూడా పెరుగుతున్నట్లు నివేదికలు వస్తున్నాయి. ఇప్పటివరకు అక్కడ రెండు డోసుల్లో టీకా తీసుకున్న తర్వాత 40వేల మందిలో వైరస్ బయటపడినట్లు సమాచారం. అటు తొలిడోసు 100శాతం పూర్తి చేసుకున్న వయనాడ్ జిల్లాలోనూ బ్రేక్ త్రూ కేసులు బయటపడుతున్నాయి. ఈ నేపథ్యంలో వైరస్ ఉద్ధృతికి కొత్త వేరియంట్ ఏదైనా కారణమా? అని వస్తోన్న అనుమానాలను కేంద్ర ఆరోగ్యశాఖ తోసిపుచ్చింది. కేరళలో 200 పాజిటివ్ కేసులకు జీనోమ్ సీక్వెన్సింగ్ చేపట్టగా కొత్త వేరియంట్ దాఖలాలు కనిపించలేదని స్పష్టం చేసింది.

**ఆస్పత్రి చేరికలు, మరణాలు తక్కువే..**

కరోనా వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత వైరస్ బారినపడితే పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. అమెరికాలో బ్రేక్ త్రూ ఇన్‌ఫెక్షన్‌లపై జరిపిన అధ్యయనంలోనూ ఇదే విషయం తేలింది. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత వైరస్ సోకినా.. ఆస్పత్రి చేరికలు, మరణాల ముప్పు ఉండవని స్పష్టం చేసింది. వైరస్ నుంచి రక్షణ కల్పించడంలో వ్యాక్సిన్‌లు సమర్థంగా పనిచేస్తున్నాయని అంతర్జాతీయ నిపుణులు పేర్కొంటున్నారు.

కొత్త వేరియంట్లు పుట్టుకొస్తే తప్ప..ప్రస్తుతానికి ప్రమాదం లేదని చెబుతున్నారు. అయినప్పటికీ వైరస్ వ్యాప్తి నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# శ్రీలంకలో దేశవ్యాప్తంగా లాక్‌డౌన్..!

## థర్డ్‌వేవ్ విజృంభణతో మరోసారి ఆంక్షలు



కొలంబో: కరోనా వైరస్ మహమ్మారి మూడో దశ ఉద్ధృతి దాటికి శ్రీలంక వణికిపోతోంది. వైరస్ ఉద్ధృతిని అదుపులోకి తెచ్చేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టినప్పటికీ నియంత్రణలోకి రాలేదు. దీంతో దేశవ్యాప్తంగా పదిరోజుల పాటు లాక్‌డౌన్ విధిస్తున్నట్లు ప్రకటించింది. శుక్రవారం రాత్రి నుంచి ఆగస్టు 30వ తేదీ వరకూ దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ ఆంక్షలు కొనసాగుతాయని వెల్లడించింది. గతకొన్ని రోజులుగా శ్రీలంకలో నిత్యం వేల సంఖ్యలో పాజిటివ్ కేసులు నమోదు కావడంతో ఆస్పత్రుల్లో చేరికలు పెరిగిపోయాయి. కేవలం గురువారం ఒక్కరోజే దాదాపు 4వేల కేసులు, 186 మరణాలు రికార్డయ్యాయి. అధికారిక లెక్కల ప్రకారం, శ్రీలంకలో ఇప్పటివరకు 3లక్షల 73వేల పాజిటివ్ కేసులు నమోదుకాగా, 6790 మంది మృత్యువాతపడ్డారు. కొలంబోలో వైరస్ తీవ్రత అధికంగా ఉంది. జూన్ తర్వాత పెరిగిన ఉద్ధృతితో మరణాల సంఖ్య పెరిగింది. దీంతో మార్చురీలు, శ్మశానవాటికలు నిండిపోతున్నాయి. ఈ నేపథ్యంలో కరోనా వైరస్ మూడో ఉద్ధృతికి అడ్డుకట్ట వేయాలని వైద్య నిపుణులతో పాటు బౌద్ధ మతాధికారుల నుంచి ఒత్తిడి పెరిగింది. దీంతో పదిరోజుల పాటు లాక్‌డౌన్ విధించాలని శిలంక అధ్యక్షుడు గోటబాయ రాజపక్స ఆదేశించారు. దీంతో ఆగస్టు 20వ తేదీ రాత్రి పది గంటల నుంచి ఆగస్టు 30 వరకు దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ ఆంక్షలు అమలులో ఉంటాయని జాతీయ కొవిడ్ నిర్మూలన కేంద్రానికి నేతృత్వం వహిస్తోన్న ఆర్మీ చీఫ్ జనరల్ శవేంద్ర సిల్వ వెల్లడించారు.

దేశంలో కరోనా వైరస్ విజృంభణతో ఆస్పత్రులు, మార్చురీలు, శ్మశాన వాటికలు కిటకిటలాడుతున్నాయని వైద్య నిపుణులు పేర్కొన్నప్పటికీ అధ్యక్షుడు గోటబాయ మాత్రం కఠిన చర్యలకు నిరాకరించారు. ముఖ్యంగా లాక్‌డౌన్ విధించడం వల్ల ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అభిప్రాయపడ్డారు. కొవిడ్ మహమ్మారి ప్రభావంతో దేశంలో రోజురోజుకి ఆరోగ్య వ్యవస్థ మరింత దిగజారిపోతుందని కూటమి సభ్యులతో పాటు అక్కడ అత్యంత శక్తివంతమైన బౌద్ధ మతాధికారుల నుంచి ఆందోళన వ్యక్తం అయ్యింది. వీటిని కట్టడి చేసేందుకు మరోసారి లాక్‌డౌన్ విధించాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారు. దీంతో తప్పని పరిస్థితుల్లో శ్రీలంక అధ్యక్షుడు లాక్‌డౌన్‌కు మొగ్గుచూపినట్లు తెలుస్తోంది.

ఇదిలాఉంటే, కరోనా వైరస్‌ను కట్టడి చేయడంలో భాగంగా శ్రీలంక ఇప్పటికే పలుమార్లు కర్ఫ్యూ ఆంక్షలు, లాక్‌డౌన్ విధించింది. ఇలా వరుస ఆంక్షలతో ఆర్థిక వ్యవస్థపై తీవ్ర భారం పడినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. ముఖ్యంగా పర్యాటక రంగం నుంచి ప్రధాన ఆదాయం పొందే శ్రీలంక, కొవిడ్ ఆంక్షల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## కవి సమయం

### గీతార్థం యిదిగో

- గీత ఒక కల్ప వృక్షము
- అది శ్రీ కృష్ణునిచే నాటబడినది
- వ్యాసునిచే పెంచబడినది
- ఉపనిషత్తులు దాని విత్తనములు
- జ్ఞాన ప్రభోదమే దాని అంకురం
- వివిధ శాస్త్ర రహస్యములు దాని కొమ్మలు
- విషయ విరక్తి, సహనము దాని చిగుళ్లు
- పరమాత్మ యొక్క పద్మముల పాద పద్మముల యందు
- భక్తియే దాని పుష్ప సుగంధం
- మోక్షమే దాని ఫలం
- నీవు దేవునివైపు ఒక అడుగు వేసినచో
- దైవం నీ వైపు పది అడుగులు వేయును
- నీ కర్తవ్యం నీవు చిత్తశుద్ధితో చేసినచో
- దైవం నీవు పొందవలసిన ఫలితం కన్న ఎక్కువే యిచ్చును
- కొండ గృహంలోనికి వెళ్లి అది పలుకలేదే అని తలంపకుము
- నీవు ధ్వని చేయి - అది ప్రతధ్వని చేయును
- ధనముతో వస్తువులను కొనగలము
- కాని మనఃశాంతిని కొనలేము
- ప్రలోభాలకు లొంగని మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.

... కవితా రచన
శ్రీ స్వామి అప్పాజి భగవాన్

## పంచాంగం

మాసం : శ్రావణ; తిథి: చతుర్థశి రా.6.28; శ్రవణం రా.8.54; వ.రా.12.49ల 2.23.
శనివారం 21-08-2021

**మేషం** : విద్యార్థులకు దూర ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా ఏ చిన్న అవకాశం దొరికినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. వృత్తుల వారికి అన్ని విధాలా కలిసిరాగలదు. పాతమిత్రుల కలయిక కొత్త అనుభూతినిస్తుంది.

**వృషభం** : వైద్యులకు శస్త్రచికిత్స చేయు నపుడు మెళుకువ అవసరం. ధన వ్యయం, చెల్లింపులలో మెలకువ వహించండి. కాంట్రాక్టర్లు, బిల్డర్లకు నిర్మాణ పనులలో ఊహించని చికాకు లెదుర్కోవలసి వస్తుంది.

**మిథునం** : ఆకస్మికంగా ప్రయాణాలు వాయిదాపడతాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. భాగస్వామికుల మధ్య కొత్త విష యాలు చర్చకు వస్తాయి. లీజు, ఏజెన్సీలు, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం** : రియల్ ఎస్టేట్ రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. గతంలో నిలిపివేసిన పనులు పునఃప్రారంభిస్తారు. ఖర్చులు పెరిగినా ప్రయోజనకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంప కాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆలయాలను సందర్శిస్తారు.

**సింహం** : సాంఘిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనుల సాను కూలతకు పలుమార్లు తిరగవలసి ఉంటుంది. బ్యాంకు నుంచి పెద్దమొత్తంలో నగదు డ్రా చేసే విషయంలో జాగ్రత్త అవసరం. పాత వస్తువులను కొంటే ఇబ్బందులు తప్పవు.

**కన్య** : రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మీ సమర్థతపై ఎదుటివారికి విశ్వాసం ఏర్పడుతుంది. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. దుబారా ఖర్చులు అధికం.

**తుల** : రావలసిన ధనం చేతికందడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరుతుంది. స్త్రీల పట్టుదల వల్ల కుటుంబ సౌఖ్యం అంతగా ఉండదు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకానొక సందర్భంలో మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.

**వృశ్చికం** :నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు పురోభివృద్ధి. బంధువుల రాక వల్ల మీరు కొంత అసౌకర్యానికి లోనవుతారు. దైవ సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటారు. కోర్టు వ్యవ హారాలు కొత్త మలుపు తిరుగుతాయి. మీ మాటే నెగ్గాలన్న పంతం విడ నాడండి.

**ధనుస్సు** : స్త్రీలు కుటుంబ పరిస్థితులతో సర్దుకుపోవడం క్షేమ దాయకం. నూతన పరిచయాలు మీ పురోభివృద్ధికి నాంది పలుకుతాయి. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు వాయిదా పడ తాయి.

**మకరం** :మనశ్శాంతి కోసం కొన్ని విషయాల్లో సర్దుకు పోవటం క్షేమదాయకం. మీ సంతానం అత్యుత్సాహాన్ని అదుపులో ఉంచటం మంచిది. స్త్రీలకు పనివారితో ఒత్తిడి, చికాకులు తప్పవు.

**కుంభం** : మీ ఏమరుపాటుతనం వల్ల పత్రాలు విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. రాజకీయాలలో వారికి ప్రత్యర్థులు పెరుగుతున్నారు అని గమనించండి. ప్రముఖుల కలయికతో పనులు సానుకూలమవుతాయి.

**మీనం** : ఉపాధ్యా యులకు అదనపు బాధ్యతలు, పనిభారం వంటి చికాకులు తప్పవు. స్త్రీలపై శకునాలు, చుట్టుపక్కల వారి వ్యాఖ్యలు తీవ్ర ప్రభావం చూపుతాయి. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లుల వసూలులో ప్రయాసలను ఎదుర్కొంటారు.

# ఆపదలో ఆదుకునే నారసింహుడు

## సంకీర్తన



నరసింహస్వామి తన భక్తుడైన ప్రహ్లాదుడిని రక్షించడం కోసమే ఆవిర్భవించాడు కనుక, భక్తులను ఆదుకోవడంలోను .. అనుగ్రహించడంలోను ఆయన ఎంత మాత్రం ఆలస్యం చేయడని అంతా విశ్వసిస్తుంటారు. ఆ స్వామి కొలువైన ప్రాచీనమైన క్షేత్రాల్లో ప్రకాశం జిల్లా పరిధిలో గల 'సింగరాయ కొండ' ఒకటిగా కనిపిస్తూ వుంటుంది. ఈ క్షేత్రం మహిమాన్వితమైనదని చెప్పబడే ఎన్నో సంఘటనలు ఇక్కడ కథలు .. కథలుగా వినిపిస్తూ వుంటాయి.

పూర్వం ఈ స్వామిని అర్చించే పూజారి, పసివాడైన తన బిడ్డతో సహా ఆలయానికి వెళ్లి, స్వామివారికి నైవేద్యం సమర్పించి వెనుతిరిగాడట. తన బిడ్డను ఆలయంలో మరిచిపోయి వెళ్లిన ఆయనకి, చాలా సేపటి తరువాత ఆ విషయం గుర్తుకు వచ్చింది. తన మతిమరుపుకు తిట్టుకుంటూ, పరుగు పరుగున ఆలయం దగ్గరికి చేరుకున్నాడు. పిల్లవాడు ఆకలితో ఏడుస్తూ ఉంటాడని అనుకుంటూ, ఆతృతగా తలుపులు తెరిచాడు.

ఆలయంలో ఆడుకుంటోన్న పిల్లవాడిని చూసి ఆనందంతో పొంగిపోయాడు. పిల్లవాడిని అక్కున చేర్చుకుని "ఆకలి వేయలేదా?" అని అడిగితే, నరసింహస్వామి మూర్తిని చూపించి ఆయన తనకి అన్నం తినిపించాడని చెప్పాడట. స్వామి ఇక్కడ ప్రత్యక్షంగా ఉన్నాడని చెప్పడానికి ఇదొక నిదర్శనమని చెబుతుంటారు. ఇక్కడి నారసింహుడు మనసున్నవాడనీ .. మహిమగలవాడనీ .. ఆపదలో ఆదుకునే బంధువని విశ్వసిస్తుంటారు.

### ఈ శకునం శుభసూచకమే !

ఏదైనా ఒక ముఖ్యమైన పనిమీద ఎక్కడికైనా వెళ్లాలని అనుకున్నప్పుడు, శకునం చూసుకుని బయలుదేరుతూ వుంటారు. కాస్త ఆలస్యమైనా మంచి శకునం చూసుకునే అడుగు బయటికి పెడుతుంటారు. ఇలా మంచి శకునం చూసుకుని బయలుదేరడం వలన, వెళ్లిన పని సఫలీకృతమవుతుందనే విశ్వాసం పూర్వకాలం నుంచీ వుంది. ఎవరికి వాళ్లు తాము తలపెట్టేకార్యాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తికావాలనే ఆశిస్తారు. అందుకే శకునానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుంటారు.

ఈ నేపథ్యంలో కొన్ని శకునాలు మంచివిగా ... మరికొన్ని శకునాలు అందుకు విరుద్ధమైనవిగా చెప్పబడుతున్నాయి. ఇక కార్యసిద్ధిని కలిగించే శకునాలలో పూలు - పండ్లు కనిపిస్తూ వుంటాయి. సాధారణంగా దైవదర్శనానికి వెళ్లాలని అనుకోగానే ముందుగా గుర్తుకువచ్చేది పూలు .. పండ్లే. భగవంతుడిని పూలతో అలంకరిస్తూ .. అర్చిస్తూ వుంటారు. ఆయనకి వివిధరకాలైన పండ్లను నైవేద్యంగా సమర్పిస్తూ వుంటారు.

ఇక శుభకార్యాలలోను పూలు - పండ్లకి ప్రధానమైన స్థానం ఇవ్వబడుతుంది. ఇవి లేకుండా శుభకార్యమనేది జరగనే జరగదు. దీనినిబట్టి పూలు - పండ్లు ఎంతటి శుభప్రదమైనవో అర్థంచేసుకోవచ్చు. అందువలన పూలబుట్టతో గానీ .. పండ్లబుట్టతో గాని ఎవరైనా ఎదురురావడం శుభసూచకంగా విశ్వసించడం జరుగుతోంది. పూలతోను ... పండ్లతోను కూడిన శకునం మంచిదిగా భావించి వెంటనే బయలుదేరవచ్చని స్పష్టం చేయబడుతోంది.

### 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయసువారు

## కోవిడ్ వాక్సిన్ వేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నాము

### 31వ వార్డ్ వైస్సార్సీపీ నాయకులు దొడ్డి బాపు ఆనంద్

విశాఖపట్నం : 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వరకు కలిగిన మహిళలు మరియు పురుషులు తప్పనిసరిగా మొదటి లేక రెండవ డోసు కోవిడ్ వాక్సిన్ వేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని 31వ వార్డ్ వైస్సార్సీపీ నాయకులు దొడ్డి బాపు ఆనంద్ పిలుపునిచ్చారు. వార్డులో 31వార్డులో కృష్ణ గార్డెన్స్లో రామాలయం వద్ద వాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈసందర్భంగా బాపు ఆనంద్ మాట్లాడుతూ, మూడవ దఫా కరోనా విజృంభిస్తున్న కారణంగా, దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సూచనలు మేరకు అందరు వాక్సిన్ని పొందాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా చిన్న పిల్లల తల్లులు విధిగా ఈ అవకాశం ఉపయోగించుకోవాలని కోరారు. వార్డులో ఎవరికైనా కరోనా లక్షణాలు కనపడితే వెను వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ పద్మ, వాలంటీర్ పవన్, గోపాల్, రత్నం, శివ, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ విస్తరక్ కార్యక్రమం



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కొయ్యూరు : కొయ్యూరు మండలంలోని విస్తరక్గా కూడా కృష్ణారావు రాష్ట్ర గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శి నియమించారు. ఈమేరకు శుక్రవారం కొయ్యూరు మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు ఆధ్వర్యంలో కొయ్యూరు మండలంలోని 20, 21 తేదీల్లో పర్యటన జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా మండలంలోని ప్రధాన సమస్యలు మీద మాట్లాడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ పాలన బాగో లేదని కేడిపేట అల్లూరి సీతారామరాజు పార్కు వద్ద పని చేసే పనివాళ్లకి ప్రభుత్వ వచ్చి రెండేళ్లు పూర్తయిన జీతభత్యాలు ఇంకా అందించలేదన్నారు. ఈ సమస్య లను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో మంగతల్లి, రీమల చంద్రరావు, అర్జునుడు, కూడా కర్రియ్య, సన్యాసిరావు పాల్గొన్నారు.

### దుర్గా మల్లేశ్వరి అమ్మవారికి

## వెండి హారం అందజేత



గొలుగొండ : శ్రావణ శుక్రవారం సందర్భంగా గొలుగొండ మండలం చీడిగుమ్మల శ్రీశ్రీదుర్గా మల్లేశ్వరి అమ్మవారికి శుక్రవారం గొలుగొండ మండలం సాలికమల్లవరం గ్రామానికి చెందిన పెదిరెడ్ల మల్లేశ్వరరావు కుమారుడు లోవ ఫణికుమార్లు రూ.34వేల విలువ గల అరకేజీ వెండి హారాన్ని సమర్పించారు.

ఈ హారాన్ని శుక్ర వారం ఆలయ కమిటీ సభ్యులు వరహాలస్వామి, లక్ష్మీనారాయణ, రాఘవలకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మల్లేశ్వరరావు సతీమణి రాము, కుటుంబ సభ్యులు కొల్లాన కొండలరావు, కొల్లాన దేవి, పత్తి రమణ, పత్తి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల దీక్షలకు

## జనసేన పార్టీ మహిళ నాయకురాలు రెయ్యి రత్న సంఘీభావం




గాజువాక : ప్రభుత్వంకి ప్రజలకి వారధిలా ఉన్న జర్నలిస్ట్ లకే న్యాయం జరగపోతే ఇక సామాన్య ప్రజలకి ఎలా న్యాయం జరుగుతుందని ప్రభుత్వాన్ని రెయ్యి రత్న ప్రశ్నించారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం పాత గాజువాక కూడలిలో గాజువాక జర్నలిస్టు అసోసియేషన్ ప్రతినిధులు నిరాహార దీక్షలు నాలుగోరోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరానికి గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 65 వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జి రెయ్యి రత్న చేరుకొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీమతి రెయ్యి రత్న మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ సిపి పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ విలేకరులకు అక్రిడేషన్ కార్డులను ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన లో ఒక్క జర్నలిస్టులకె సరైన న్యాయం జరగడం లేదని అన్నారు. చిన్న పత్రికలైనా ఈ రోజు, వార, పక్ష, మాస పత్రికలకు జిఎస్టి నిబంధనలతో అక్రిడేషన్లు మంజూరు చేయకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కరోనా సమయంలో ప్రాణాల సైతం లెక్కచేయకుండా కుటుంబాలని పక్కనబెట్టి విధి నిర్వహణ లో చనిపోయిన జర్నలిస్టులకు ఇప్పటికీ న్యాయం జరగలేదన్నారు.

60 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులకు పది వేల రూపాయల పెన్షన్ అందజేయాలని అలాగే జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ కల్పించాలని కాకుండా జర్నలిస్టుల పిల్లలకు ఎల్కేజీ నుండి పిజి వరకు ఉచిత విద్యను అందించాలని అలాగే స్థానిక పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా జర్నలిస్టుల బతుకులు మారడం లేదని గాజువాక జర్నలిస్టు అసోసియేషన్ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్రెడ్డి నాయకత్వంలో నైనా మేలు జరుగుతుందని ఆశించిన జర్నలిస్టులకు నిరాశ ఎదురైందని అసోసియేషన్ ప్రతినిధులు వారి ఆవేదనను వెలిబుచ్చారు. ప్రభుత్వం తమ కోరికలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. ఈ దీక్షా శిబిరంలో ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షుడు కె.రాము ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.పరసురం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పితాని ప్రసాద్ బాలు, రాష్ట్ర నాయకులు వెంకట్, గాజువాక జర్నలిస్ట్ మెంబర్ వసంత్, నీరుకొండ నాయుడు, సునీల్, గాజువాక జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు,జనసేనపార్టీ నాయకులు మజ్జి వాసు, జీ హరిబాబు, సతీష్ జయదేవ్, జనార్దన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### పూడిమడకలో నేడు

## మహాదేవుని ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



అచ్యుతాపురం : మత్స్యకార గ్రామమైన పూడిమడకలో స్వయంగా వెలిసిన మహాదేవుని ఆలయ నిర్మాణానికి, పిర మిడ్ నిర్మాణానికి నేడు (శని వారం) శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు గ్రామ ప్రజలు, శ్రీ స్వయంభు ధ్యానసాగర పిరమిడ్ ట్రస్ట్ వారు తెలిపారు. పూడిమడకలో ఒక గృహ స్తుడు ఇల్లు నిర్మించుకోవడానికి భూమిలో తవ్వు తుండగా శివలింగం బయటపడిందని స్థానికులు తెలిపారు.

## సింహాచలేశున్ని దర్శించుకున్న పలువురు ఉన్నతాధికారులు







సింహాచలం: సింహగిరి పై వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారిని శుక్రవారం డీఆర్డీఓ చైర్మన్ సతీశ్ రెడ్డి, శాస్త్రవేత్త చంద్రశేఖర్, ఆర్జేసీ ఆజాద్ మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ జాయింట్ కమిషనర్ హర్ష వర్ధన్ మరియు జివియంసి కమిషనర్ సృజనా పలువురు ఉన్నతాధికారులు దర్శించుకున్నారు. సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ ఈఓ సూర్యకళ సాదర స్వాగతం పలుకగాఆలయంలో పూజలు అనంతరం కప్పస్తంబ ఆలింగనం లక్ష్మీ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు బేడా మండపంలో వీరికి వైధికులు వేద ఆశీర్వచనం పలుకగా అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## 22, 23 తేదీల్లో పలు రైళ్లు రద్దు

విశాఖపట్నం : వాల్తేరు డివిజన్ పరిధిలోని విజయనగరం-కోరుకొండ మధ్య సబ్వే నిర్మాణ పనులు చేపడుతున్న కారణంగా ఈనెల 22, 23వ తేదీల్లో పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు కొన్ని రైళ్లను రీ షెడ్యూల్ చేస్తున్నట్టు వాల్తేరు డివిజన్ సీనియర్ డీసీఎం ఏకే.త్రిపాఠి తెలిపారు.

22న రద్దయిన రైలు : గుంటూరు-రాయగడ (07243)

23న రద్దయిన రైళ్లు : సంబల్పూర్-నాందేడు (02085), భువనేశ్వర్-సికింద్రాబాద్ (07015), రాయగడ-గుంటూరు (07244), విశాఖ-గుణుపూర్ (08522), గుణుపూర్-విశాఖ (08521), విశాఖ-భువనేశ్వర్ (08570), భువనేశ్వర్-విశాఖ (08569), విశాఖ-రాయపూర్ (08528), రాయపూర్-విశాఖ (08527)

రీ షెడ్యూల్ చేసిన రైళ్లు : ఈనెల 22న అలెప్పీలో ఉదయం 6 గంటలకు బయలు దేరాల్సిన అలెప్పీ-ధనబాద్ (03352) ఉదయం 11.45 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు ముంబయిలో బయలు దేరాల్సిన ముంబయి-భువనేశ్వర్ (01019) ఎక్స్ప్రెస్ సాయంత్రం 5.30 గంటలకు, ఉదయం 6.20 గంటలకు గౌహతిలో బయలు దేరాల్సిన గౌహతి-బెంగళూరు (02510) ప్రత్యేక రైలు మధ్యాహ్నం 12.20 గంటలకు, ఈనెల 21న రాత్రి 7.25 గంటలకు డిబ్రూగర్లో బయలుదేరాల్సిన డిబ్రుగర్-కన్యాకుమారి (05906) ఎక్స్ప్రెస్ అర్ధరాత్రి 12.05 (తెల్లవారితే 22వ తేదీ) బయలుదేరనున్నాయి.

# ఆంధ్రాలో అంగన్వాడీల జీతాలు పెంచాలి

### ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి, అంగన్వాడీ అసోసియేషన్ (ఏఐటియుసి)







విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) గతంలో తెలంగాణలో అంగన్వాడీ కార్యకర్తల జీతాలు కంటే వెయ్యి అదనంగా ఇచ్చి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా సంఘ అధ్యక్షులు యమ్ ఏ రాజు గుర్తు చేశారు. అదే విధంగా ప్రస్తుతం మళ్లీ జీతాలు పెంచాలన్నారు. ఈ మేరకు నర్సీపట్నంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం గా ఆంధ్రా లో వెయ్యి రూపాయల పెంచి అంగన్వాడీల జీతాలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రస్తుతం తెలంగాణలో అంగన్వాడీ కార్యకర్తలకు 13600 ఇస్తూ జీవో విడుదల చేసిన సంగతి అందరికీ తెలిసిందే అన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్ర లో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు, మినీ వర్కర్లకు,ఆయాలకూ వేతనాలు పెంచుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం 14600 రూపాయల చొప్పున వేతనాలు చెల్లించాలని కోరుతున్నామన్నారు. ప్రస్తుతం మొబైల్ ఫోన్లు పనిచేయక కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్న సంగతి ఇటీవల రాష్ట్ర డైరెక్టర్ నిర్వహించిన జాయింట్ సమావేశంలో వెల్లడించడం జరిగిందని అన్నారు. డివైజర్లు విషయంలో కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న విషయాన్ని గుర్తించాలని కోరుతున్నామన్నారు.

### వరలక్ష్మి దేవి అలంకరణలో

## రత్నగిరి వనదుర్గమ్మ అమ్మవారు



అన్నవరం : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో క్షేత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శ్రావణ మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ శ్రావణ మాసం ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ వనదుర్గమ్మ అమ్మవారు వరలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కోట. శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేద పండితులు,వ్రత పురోహితులు అమ్మవారికి కలశ పూజ,నవగ్రహ పూజ, మూల మంత్రములు,చండీ హెూమం నిర్వహించారు. అనంతరం 11గంటలకు పూర్ణాహుతి గావించారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర. త్రినాధరావు, ఏఈవో ఎం.కె. టి.వి.ప్రసాద్, సూపరింటెండెంట్ లు బలువు. సత్య శ్రీనివాస్, పర్వత నరేష్, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టెక్స్టైల్స్ రంగంతో మెరుగైన ఉపాధి

అచ్యుతాపురం : వ్యవసాయ రంగం తరువాత అతి పెద్ద ఉపాధినిచ్చేది టెక్స్టైల్స్ రంగమని నీతి ఆయోగ్ సీఈవో అమితాబ్కాంత్ అన్నారు. దేశంలో అతిపెద్ద దుస్తుల తయారీ కంపెనీ అయిన అచ్యుతాపురంలో గల బ్రాండిక్స్ను గురువారం ఆయన బృంద సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేలాది మంది మహిళలకు ఒకేచోట ఉపాధి అవకాశం లభించడం ఈ ప్రాంత అభివృద్ధికి దోహదమన్నారు. కంపెనీ పనితీరు, మహిళా ఉద్యోగినుల ఆర్థిక స్వావలంబన తదితరా లను బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి వారికి వివరించారు. ఈ కంపెనీ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని బృందం సభ్యులు భరోసా ఇచ్చారు. అనంతరం శ్రీలంకలో ఉన్న కంపెనీ చైర్మన్ అష్రఫ్, ఎండీ అసితాతో వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అరుణ్బాబు పాల్గొన్నారు.

# 140 రోజు స్టీల్ ప్లాంట్ పరిరక్షణ దీక్ష లో పాల్గొన్న 'ఏపీ బేవరేజెస్ కార్మికులు'




విశాఖపట్నం : జివియంసి వద్ద వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై చేపట్టిన దీక్ష కార్యక్రమం 140 వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఏపీ బేవరేజెస్ కార్మికులు మరియు సిఐటియు జగదాంబ జోన్ కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన సీఐటీయూ జోన్ కార్యదర్శి కెవిపి చంద్రమౌళి అకుంఠిత దీక్షతో మొక్కవోని విశ్వాసం తో స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై పోరాడుతున్న కార్మికులందరికీ మరీ ముఖ్యంగా ఈరోజు దీక్షలో హాజరైన ఏపీ బేవరేజెస్ కార్మికులకు అభినందనలు తెలియజేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ లాంటి సంస్థ యావద్భారత దేశంలోనే లేదని ఇటువంటి పరిశ్రమను ప్రైవేట్ చేయదలచిన వారు చరిత్రహీనులుగా మిగిలిపోతారని దేశంలో ఒక పరిశ్రమను కూడా స్థాపించిన చరిత్ర లేని బీజేపీ ఈరోజు ఉన్న పరిశ్రమలు అమ్మడానికి ఏ హక్కుతో ముందుకు వస్తుందని ప్రశ్నించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ వచ్చిన తర్వాత ఒక కుగ్రామంగా ఉన్న విశాఖపట్నం ఈరోజు స్మార్ట్ సిటీ స్థాయికి ఎదిగింది అని ఇంత కీలకమైన పరిశ్రమను దానికి సంబంధించిన 25 వేల ఎకరాల భూమిని కాజేయడానికి తమ కార్పొరేట్ మిత్రులకు దోచి పెట్టడానికి మోడీ ప్రభుత్వం చూస్తోందని ఎట్టి పరిస్థితుల్లో మోడీ కల నెరవేరదని తెలియజేశారు. ఇప్పటికే అఖిలపక్ష కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు అన్ని ఏకమై ముక్తకంఠంతో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తున్నారని స్టీల్ ప్లాంట్ లోకి ప్రైవేట్ వారిని అడుగుపెట్టనివ్వమని స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాలు హెచ్చరించారని తెలియజేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు కార్మికులు ఇదే స్ఫూర్తితో పోరాటాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ బేవరేజెస్ కార్మిక నాయకులు, సి ఐ టి యు జగదాంబ జోన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉద్యమాల ద్వారా విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ



గాజువాక : ఐక్య ఉద్యమాలు ద్వారానే విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షించుకోవాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మిరియాల రాజా రెడ్డి అన్నారు. కూర్మన్నపాలెం వద్ద కార్మికులు చేస్తున్న దీక్షకు శుక్రవారంసంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యమాల ద్వారానే మన హక్కులు సాధించుకో గలం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు దారుణంగా ఉన్నాయని, ప్రైవేటీకరణ, పెట్టుబడుల ఉపసంహరణ పైనే వారి ఆలోచన ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక వనరుల కోసం ఎవరినైనా బలి చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్మికుల పైన, రైతుల పైన, విద్యార్థుల పైన దాడి చేస్తుందన్నారు. కోల్ ఇండియాలో కూడా అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి, జాబు లేకుండా చేయాలని చూస్తోందన్నారు. కార్మిక చట్టాలు, లేబర్ కోర్టు మార్పులు తీసుకు వస్తుందని అన్నారు. విశాఖ స్టీల్ మైన్స్ విషయానికొస్తే బయ్యారం గనులు వాడుకోవచ్చునని ఈ విషయంలో కెసిఆర్ గూడా పూర్తి మద్దతిస్తున్నారని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమానికి తమ యూనియన్ పూర్తి మద్దతు తెలుపుతుందని తెలిపారు. తెలంగాణలో ఉన్న బొగ్గు గనులపై సింగరేణికి హక్కు లేకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు. అంబానీ, ఆ దానిల కోసమే కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కాబట్టి అందరం కలిసి కట్టుగా ఉద్యమిస్తే తప్ప విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షించుకోలేమన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో విశాఖ స్టీల్ ప్లాంట్ ఎంతో మంది రైతులు తమ యొక్క ఇళ్ళు భూములు త్యాగాలు చేసిన ఫలితంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ప్రతినిధులు పి మల్లేష్, ఎం రణధీర్, జీ రమేష్, రిచర్డ్, ఏ రమేష్, వర్మ, ,ఎస్ బీఎం విభాగాల నాయకులు ఎం ఎం రవికుమార్, డి దేవుడు, సుబ్బారావు, జి ఆనంద్, కె. శ్రీనివాస్, ముని వెంకటరమణ, డి రమేష్, వర్మ తదితరులతోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు ఉక్కు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాల్లో హెచ్ఐవీ/ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు

విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్కీమ్ మరియు సీడ్ మొబైల్ ఐసీటీసీ ఆధ్వర్యంలో ధర్మసాగరం మరియు రాట్నాలపాలెం గ్రామాల్లో సీడ్ మొబైల్ ఐసీటీసీ ద్వారా టార్గెట్ పీపుల్ కి హెచ్ఐవి/ఎయిడ్స్ టెస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ మొబైల్ కౌన్సిలర్ అర్జున్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా రక్త పరీక్షలు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి /ఎయిడ్స్ పైన అవగాహన కల్పిస్తూ అవసరమైన వారిని గుర్తించి 45 మందికి రక్తపరీక్షలు చేయ డం జరిగింది. అదేవిధంగా కరోనా పై కూడా అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, లింక్ వర్కర్ నవ్య యల్ టి కె. కిషోర్, ఆరోగ్య సిబ్బంది, సచివాలయం ఏ యన్ యమ్, ఆశావర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# రాజీవ్ గాంధీ మ్యూజియం నిర్మించకపోతే ఉద్యమం చేస్తాం..

## రాజీవ్ గాంధీ 77వ జయంతి కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు



విశాఖపట్నం : విశాఖ బీచ్ రోడ్ లో రాజీవ్‌గాంధీ మ్యూజియం అధునాతన సౌకర్యాలతో నిర్మించి అంకితం చేయకపోతే ప్రజా పోరాటం చేస్తామని రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి ఏ నారాయణ రావు తెలిపారు.నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తోట వాసుదేవరావు ఆధ్వర్యంలో భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 77 వ జయంతి కార్యక్రమాలు డాక్టర్ సాకే శైలజానాథ్ గారి సూచన మేరకువిశాఖ బీచ్ రోడ్ లో మరియు అల్లిపురం కెప్టెన్ రామారావు జంక్షన్లో ఘనంగా జరిగాయి .ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ కన్వీనర్ గంప గోవిందరాజు విశాఖ కోవిడ్ కంట్రోల్ కమిటీ కన్వీనర్గుత్తుల శ్రీనివాసరావునగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తోట వాసుదేవరావునగర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోడి బోయిన పరదేశి నగర సీనియర్ నాయకుడు బొమ్మల దేవా ఇతర నాయకులు పాల్గొని ..స్వర్గీయ రాజీవ్ గాంధీ ఈ దేశ అభివృద్ధికి సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధికి ప్రపంచ దేశాలకు స్ఫూర్తిగా నిలిచారని తెలియజేశారు.భారతదేశంలో ఉన్న పేద ప్రజలకు కూడు గూడు గుడ్డ ఈ లోటు లేకుండా ఎన్నో పథకాలు రూపొందించారని తెలియజేశారు .ఆయన మరణం ఈ దేశానికి తీరని లోటని ఆయన పరిపాలన నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పేరుతో రాజీవ్ గాంధీ గిరిజన క్రీడలు నిర్వహించాలని అకాడమీలు నెలకొల్పాలని జి ఎ నారాయణ రావు డిమాండ్ చేశారు .స్వర్గీయ రాజీవ్గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేయడమే కాకుండా పొన్నూరు టు లో పంచడం జరిగింది.

# 23న ఎన్టీపీసి సియస్ఆర్ నిధులతో వికలాంగులకు కృత్రిమ అవయవాలు సరఫరా

పరవాడ: పరవాడ మండలంలో అన్ని రకాల అంగవైకల్యం కలిగిన వికలాంగులకు ఈ నెల 23 వ తేది సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ వద్ద ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్టీపీసి సియస్ ఆర్ నిధులతో కృత్రిమ అవయవాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని పరవాడ ఎంపీడీఓ హేమసుందరరావు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

ఇది ఒక పబ్లిక్ సెక్టార్ ఎంటర్ ప్రైజస్ సంస్థ ఆర్ట్ ఫీసియల్ సెల్లింగ్స్ మరియు మానిఫేక్షరింగ్ కంపెనీ కాన్పూరు వారిచే నిష్ణాతులైన ఎక్స్ పర్ట్స్ నేతృత్వంలో అవయవాల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా అంగవైకల్యంతో వినికిడి సాధనాలు, ఇతరత్రా సాధనాలు అవసరం అయిన వాళ్లు సంబందిత అదీకృత అధికారి దృవీకరించిన మెడికల్ సర్టిఫికెట్ తీసుకుని రావాలని,

ఈ అవకాశాన్నీ మండలంలో గల వికలాంగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఈ మేరకు ఆయా గ్రామాల సర్పంచ్ లు వారి పరిదిలో ఉన్న వికలాంగులను గుర్తించి మోటివేట్ చేసి సోమవారం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చే విదంగా ఏర్పాటు చేయాలని ఈ సందర్బంగా ఎంపీడీఓ హేమసుందరరావు కోరారు.



# ఆన్‌లైన్ జీఓ లను ఉపసంహరించుకోవడం స.చ విరుద్ధం

**- సమాచార హక్కు ప్రచార ఐక్య వేదిక జిల్లా కార్యదర్శి కేవీ రమణ**



దేవరాపల్లి : ఆన్‌లైన్ మోడు నుంచి జీ.ఓ లను ఉపసంహరించుకుంటే పారదర్శకత పోతుందని సమాచార హక్కు ప్రచార ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.రమణ అన్నారు. జీవోలను ఆన్‌లైన్‌లో పోస్ట్ చేయకూడదని ప్రభు త్వం ఇటీవల తీసుకున్న నిర్ణయం వల్లన ప్రభుత్వ పాలనలో పార దర్శకత పోతుందని ఇది సమాచార హక్కు చట్టం -2005 కు విరుద్ధమని అన్నారు. స్థానిక విలేకర్లతో శుక్రవారం ఆయన మాట్లాడారు. 2008 లొ డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వం సంబంధిత శాఖల వెబ్సైట్లలో జీ.వో.లను ఉంచ డం ప్రారంభించిందని, దీని వలన ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెరిగిందని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు పబ్లిక్ డాక్యు మెంట్ కేట గిరీలో ఉన్నందున వాటి పారదర్శకత పాటిం చాలని, పాలనలో రహస్య లేనప్పుడు మాత్రమే సుపరిపాలన సాధ్యం అవుతుందని ప్రభుత్వ నిర్ణయాలను తెలుసుకునే హక్కు ప్రజ లకు ఉందని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని రమణ విజ్ఞప్తి చేశారు.

# చౌడువాడ హత్యాయత్నం కేసులో 10గంటల వ్యవధిలో నిందితుడి అరెస్టు

**- విజయనగరం జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఐపిఎస్**



విజయనగరం : విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం చౌడువాడ గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున 2గంటల సమయంలో గాలి రాములమ్మ, బాకి సంతోషి, బాకి అరవింద్‌లపై పెట్రోలు పోసి, నిప్పు పెట్టి, హత్యాయత్నం చేసిన నిందితుడు ఆళ్ళ రాంబాబును కేవలం 10గంటల వ్యవధిలో అరెస్టు చేసినట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆగస్టు 20, శుక్రవారం నాడు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ నిందితుడు ఆళ్ల రాంబాబుకు బాధితురాలు గాలి రాములమ్మకు మనస్పర్థలు రావడంతో వివాహం చేసుకొనేందుకు రాంబాబు నిరాకరించాడు. ఈ కారణంతో వారు పూసపాటిరేగ పోలీసు స్టేషనులో బాధితురాలు ఫిర్యాదు చేయడంతో ఇరు కుటుంబాలకు రెండు మాసాలు క్రితం కౌన్సిలింగు నిర్వహించడం, రాంబాబు వివాహం చేసుకుంటానని చెప్పడంతో, ఇరు కుటుంబాలు రాజీ పడడం జరిగిందన్నారు. అనంతరం, రాములమ్మపై అనుమానంతో రాంబాబు మళ్ళీ పెండ్లి చేసుకోవడానికి నిరాకరించడం, ఆమెను హత్య చేయాలనే ఉద్దేశ్యంతో చౌడువాడ గ్రామంకు వచ్చి, నిద్రిస్తున్న వారిపై పెట్రోలు పోసి, నిప్పు పెట్టడంతో, వారికి తొడల దిగువ భాగంన కాలిన గాయాలయ్యాయి. ఈ సంఘటన జరిగిన తరువాత ధనలక్ష్మి అనే ఆమె దిశా ఎస్ఓఎస్‌కు శుక్రవారం, తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఫిర్యాదు చేయడంతో, అప్రమత్తమైన పోలీసులు కానిస్టేబులు దామోదర్, హెూం గార్డు సత్యన్నారాయణ బీటు డ్యూటీ నిర్వహిస్తూ, వర్షం పడుతున్నా, తడుచుకుంటూ, కేవలం 21నిమషాల వ్యవధిలో సుమారు 25 కి.మీ.లు ప్రయాణించి, సంఘ టనా స్థలంకు చేరుకున్నారన్నారు. వెంటనే, వారు కాలిన గాయాలతో ఉన్న ముగ్గురు బాధితులను ఆటోలో భోగాపురం సిహెచ్‌సి కి చికిత్స నిమిత్తం తరలించారన్నారు. సిహెచ్‌సిలో ప్రాధమిక చికిత్స నిర్వహించిన తరువాత 108 వాహనంలో మెరుగైన చికిత్స కొరకు విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేసామన్నారు. పూసపాటిరేగ ఎస్ఐ జయంతి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, నిందితుడి గురించి గాలింపు నిర్వహించి, సంఘటన జరిగిన 10 గంటల వ్యవధిలోనే కృష్ణాపురం వద్ద నిందితుడ్నిఅరెస్టు చేసామన్నారు. నిందితుడి కుటుంబ సభ్యుల ప్రోత్సహంతోనే రాంబాబు హత్యాయత్నంకు పాల్పడ్డాడని బాధితురాలు రాములమ్మ చెప్పినందున, ఆ కోణంలో కూడా దర్యాప్తు నిర్వహించి, నిజంగా ఈ కేసుతో సంబంధం ఉన్నట్లయితే ఎవ్వరినీ ఉపేక్షించమని, వారిని కూడా అరెస్టు చేస్తామన్నారు. అంతేకాకుండా, ఈ కేసులో దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి, 7 దినాల్లోనే చార్జిషీటు దాఖలు చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. రాములమ్మ సోదరి ధనలక్ష్మి మొబైల్ ఫోనులో దిశా (ఎస్ఓఎస్) యాప్ ఉండడం వలనే, వారు అర్ధరాత్రి అయినప్పటికీ పోలీసులకు సమాచారం అందించగలిగారని, అదే విధంగా పోలీసులు కూడా సకాలంలో సంఘటనా స్థలంకు చేరుకొని, బాధితులను రక్షించగలిగారన్నారు. కావున, ప్రజలంతా తప్పని సరిగా తమ మొబైల్ ఫోనుల్లో దిశా ఎస్ఓఎస్ యాప్‌ను డౌనులోడు చేసుకోవాలని, ఆపద సమయంలో యాప్‌లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేసి, పోలీసుల సహాయం పొందాలని జిల్లా ఎస్పీ ఎం.దీపిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సమస్యలు పరిష్కారానికే కృషి

**- పారిశుధ్యం, వీధిలైట్లు, మంచినీటిపై ప్రత్యేక దృష్టి**

**- పరవాడ సర్పంచ్ సిరపురపు, వైస్ సర్పంచ్ బండారు**



పరవాడ : గ్రామంలో గల సమస్యలు పరిష్కారానికే కృషి చేస్తామని పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, వైస్ సర్పంచ్ బండారురామారావు తెలిపారు. శుక్రవారం వీళ్ళ విజయభాను ప్రతినిధితో మాట్లడుతూ మండల కేంద్రమైన పరవాడలో గల ప్రజా సమస్యలు పరిష్కారానికే కృషిచేస్తాను అని పారిశుధ్యం,వీది లైట్లు, మంచినీటి సమస్యలును సత్వరమే పరిష్కారం విధంగా చర్యలు తీసుకుంటామనీ అన్నారు. గ్రామంలో ఎటువంటి సమస్య వచ్చిన ఏల్లప్పుడూ పంచాయితీ కార్యలయంలో అందుబాటులో ఉంటామన్నారు. పరవాడ బిసి కాలనీలో పలు సమస్యలు పరిష్కరించే విధంగా కార్యచరణ చేపడతున్నామన్నారు. అలాగే వాతావరణంలో మార్పులు కారణంగా జ్వరాలు వచ్చే అవకాశం ఉందిఅన్నారు. ప్రతి ఒక్కరు పలు జాగ్రత్తులు తీసుకోవాలి అని కోరారు. వేడి నీటీని ప్రతి ఒక్కరు త్రాగాలి అన్నారు. మనచుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి అని అన్నారు, నీటిని నిల్వ ఉంచరాదు అని కోరారు. వర్షకాలం పలు జాగ్రత్తులు తీసుకుంటే వ్యాధులను నివారించువచ్చు అన్నారు.

# రైతుబజార్లలో అమ్మకాలకు ప్రత్యేక అనుమతి

దేవరాపల్లి : స్థానిక హెూల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేక వంకాయ రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించిన విప్ ముత్యాలనాయుడు సమస్యను జేసీ వేణుగోపాలరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వ్యవసాయ శాఖ కమిషనర్ ప్రద్యుమ్న, జేసీ ఆదేశాలతో క్షేత్రస్థాయిలో రైతుల ఇబ్బందులు తెలుసుకోవడానికి మార్కెటింగ్, ఉద్యాన శాఖ అధికారులు గురువారం ఇక్కడకు వచ్చారు. పెట్టుబడి ఖర్చులూ రావడం లేదని, దళారుల చేతుల్లో దోపిడీకి గురవుతున్నామని కొంతమంది రైతులు మార్కెటింగ్ శాఖ ఉన్నత శ్రేణి కార్యదర్శి పి.పాపారావు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను రైతుబజార్లలో అమ్ముకోవడానికి ప్రత్యేక అనుమతినిస్తామని పాపారావు చెప్పారు.




# నడుము నొప్పి అపోహలు



మనలో చాలామంది ఎప్పుడో ఒకప్పుడు నడుము నొప్పి బాధను అనుభవించినవారే. ప్రతి 10 మందిలో కనీసం 8 మంది ఏదో సమయంలో దీని బారినపడుతున్నట్టు అంచనా. ఈ నడుము నొప్పిపై అపోహలూ ఎక్కువే. వ్యాయామం చేస్తేనో, బరువులు ఎత్తితేనో నడుము నొప్పి వస్తుందని ఎంతోమంది అనుకుంటూ ఉంటారు. ఇది వస్తే పూర్తిగా మంచంపై విశ్రాంతి తీసుకోవాల్సిందేనని భావిస్తుంటారు. అసలు ఇలాంటి అపోహల్లో నిజమెంతో తెలుసుకుందామా...

**ఎప్పుడూ నిటారుగానే కూచోవాలి:**

ముందుకు వంగి కూచోవటం వల్ల వెన్నెముకకు హాని కలుగుతుందన్నది నిజమే. కానీ పూర్తి నిటారుగా, చాలాసేపు అలాగే కూచున్నా వెన్నెముక త్వరగా అలసిపోతుంది. కాబట్టి ఎక్కువ సమయం కూచోవాల్సి వస్తే.. కుర్చీ వెనక భాగానికి వెన్ను ఆనించి, కొద్దిగా ముందుకు వంగి కూచోవాలి. కాళ్లు నేలను తాకుతుండేలా చూసుకోవాలి. ఎప్పుడూ కూచునే ఉండకుండా.. గంటకోసారి లేచి కాస్త అటూఇటూ నడవటం.. ఫోనులో మాట్లాడటం వంటి పనులను నిలబడే చేస్తుండటం మంచిది.

**మరీ బరువైన వస్తువులను ఎత్తరాదు:**

ఎవరికైనా శక్తికి మించిన బరువులను ఎత్తటం శ్రేయస్కరం కాదు. అయితే నడుమునొప్పి విషయంలో ఎంత బరువు ఎత్తుతున్నామన్న దానికన్నా ఎలా పైకి లేపుతున్నామన్నదే కీలకం. ఆయా వస్తువులను దూరం నుంచి వంగి ఎత్తటం కాకుండా.. వాటికి దగ్గరగా వచ్చి మోకాళ్ల మీద కూర్చుని పైకెత్తాలి. వెన్ను నిటారుగా ఉండేలా, శరీరం బరువు కాళ్లపై సమంగా పడేలా చూసుకోవాలి. ఈ సమయంలో శరీరం పక్కలకు తిరిగినా, వంగినా వెన్నెముకను దెబ్బతీస్తుంది.

**పూర్తి విశ్రాంతి తీసుకోవటమే మంచి చికిత్స :**

చిన్న చిన్న గాయాలు, బెణుకుల వంటి కారణంగా హఠాత్తుగా నొప్పి వస్తే విశ్రాంతి తీసుకోవటం మంచిదే. అయితే పూర్తిగా మంచం మీదే పడుకోవాలనేది మాత్రం అపోహ. ఒకట్రెండు రోజులు కదలకుండా పూర్తిగా మంచం మీదే ఉండిపోతే నడుము నొప్పి మరింత ఎక్కువ అవుతుంది.

**గాయాల వల్లనే నొప్పి కలుగుతుంది :**

ఒక్క గాయాలే కాదు.. వయసుతో పాటు వచ్చే వెన్నుపూసల అరుగుదల, రకరకాల కండరాల సమస్యలు, ఇన్‌ఫెక్షన్లు, జన్యు పరమైన కారణాల వంటివి కూడా నడుము నొప్పికి కారణమవుతాయి.

**బక్క పలుచని వారికి నొప్పి రాదు :**

బరువు ఎక్కువ ఉన్న వారికి నడుమునొప్పి బాధలు ఎక్కువన్న మాట నిజమేగానీ అలాగని బక్కగా ఉండే వారికి నడుము నొప్పి రాదనుకోవటానికి లేదు. నడుము నొప్పి ఎవరికైనా రావొచ్చు. నిజానికి ఆహారం సరిగా తీసుకోకుండా చాలా సన్నగా ఉండేవారికి ఎముక క్షీణత ముప్పూ ఎక్కువే. ఇలాంటి వారికి నొప్పులే కాదు, వెన్నెముక విరిగే ప్రమాదమూ ఉంటుంది.

**వ్యాయామం వెన్నెముకకు హాని చేస్తుంది :**

ఇది చాలా పెద్ద అపోహ. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే వెన్నునొప్పి రాకుండా నివారించుకునే వీలుంది. తీవ్ర గాయాల కారణంగా వెన్నునొప్పితో బాధపడుతున్నవారికి వెద్యులు ప్రత్యేక వ్యాయామాలు సూచిస్తారు. ఇక నొప్పి తగ్గిన తర్వాత తగు వ్యాయామాలు చేయటం ద్వారా మున్ముందు మళ్లీ నడుము నొప్పి బారినపడకుండా చూసుకోవచ్చు.

**నిర్లక్ష్యానికి మూల్యమెక్కువ**

నడుము యాంజెనాకు సరైన చికిత్స చేయించకుండా నిర్లక్ష్యం చేస్తే.. పురుషాంగానికి రక్తప్రసరణ మందగించి, సామర్థ్య సమస్యలు తలెత్తవచ్చు. రెండో సమస్య- పాదాలకు రక్తప్రసరణ తగ్గిపోవటం. దీనివల్ల పాదాల్లో తీవ్రమైన నొప్పితోపాటు కండ నల్లబారటం, గ్యాంగ్రీన్ వంటి సమస్యలు తలెత్తుతాయి. సెక్సు సామర్థ్యాన్ని పదిల పరచుకోవటానికీ, పాదాల్ని పరిరక్షించుకోవటానికి మధుమేహులు నడుము యాంజెనా విషయంలో నిరంతరం జాగ్రత్తగా ఉండాల్సిందే.

**పెయిన్ కిల్లర్లు వద్దు:**

నడుము నొప్పితో బాధపడేవారు.. తరచూ డాక్టర్లను మార్చేస్తుంటారు. దీనితో వారు వాడే నొప్పినివారిణ మాత్రల (పెయిన్ కిల్లర్లు) బ్రాండ్లు కూడా ఎప్పటికప్పుడు మారిపోతుంటాయి. కొంతమంది డాక్టర్ని సంప్రదించటానికి బదులుగా, తమకు తామే నేరుగా మందుల దుకాణానికి వెళ్లి పలురకాల మాత్రల్ని తెచ్చుకుని వాడేస్తుంటారు. ఏ కొంచెం నొప్పిగా, నలతగా ఉన్నా వెంటనే మాత్ర వేసేసుకుంటారు. ఇలా పెయిన్ కిల్లర్లను ఏళ్ల తరబడి విచ్చలవిడిగా వాడటం వల్ల రెండురకాలుగా నష్టం వాటిల్లుతుంది. ఎలాగంటే.. నొప్పి నివారిణి మాత్రలతో నొప్పినుంచి ఉపశమనం పొందుతూ, నడుము యాంజెనాకు సరైన వెద్య చికిత్స తీసుకోకపోవటం వల్ల పాదం కోల్పోయే ప్రమాదం తలెత్తుతుంది. రెండోవెపు- మూత్రపిండాల వైఫల్యం తెలెత్తే అవకాశం పెరుగుతుంది. పెయిన్ కిల్లర్లను ఎక్కువెక్కువగా వాడటమే ఇలాంటి సమస్యకు కారణం. ప్రత్యేకించి మధుమేహుల్లో పెయిన్ కిల్లర్లు కిడ్నీ వెఫల్యానికి దారితీస్తాయి. కొంతలో కొంత ప్యారసెటమాల్ వంటివే కిడ్నీలకు సురక్షితమైన మాత్రలుగా తేలాయి.

# అధిక స్వేచ్ఛను పిల్లలకు ఇవ్వకూడదు



ఎంతో మంది పిల్లలు తల్లిదండ్రుల దగ్గర ఎక్కువగా గారాబంగా ఉండి కొన్ని విషయాలలో చేయరాని విషయాలు చేస్తుంటారు. తల్లితండ్రులనుంచి చాలా గారాబం పొందే పిల్లలకు ఏ నియమాలు కాని, నిరాశ కాని, వస్త్రధారణ నియమనిబంధనలు కాని మర్యాద కాని ఉండవని మీరు అనుకుంటారు. నిజమే, కాని వారు ఒక్కరే కాదు. మీ అలవాట్లలో కొన్నిటి మూలంగా మీరు గారాబం చూపించే తల్లితండ్రుల కేటగిరి క్రిందకు వస్తారు అంటే మీరు ఆశ్చర్యపోతారు, నిపుణుల ప్రకారం కూడా, మీరు మీ పిల్లల పట్ల చేస్తున్నది సరిఅయినదిగా భావిస్తుంటారని తెలుస్తున్నది.

చాలామంది తల్లితండ్రులు వారివారి పాత్రను తప్పుగా అర్థం చేసుకుంటున్నారు అని పేరెంటింగ్ ఎక్స్పర్ట్ లియోనార్డ్ సాక్స్, చెస్టర్ దేశం లోని ఫామిలి డాక్టర్, గర్ల్స ఆన్ ది ఎడ్జ్ అండ్ బాయ్స్ అడ్రిఫ్ట్' రచయిత చెపుతున్నారు. తమ పిల్లలని టాప్ కాలేజ్‌లో సీట్ సంపాయించటం వాళ్ల నిరాశకు గురి కాకుండా ఉండేందుకు మాత్రమే వారి పాత్ర ఉంటుందని చాలామంది తల్లితండ్రుల అభిప్రాయం. క్లిష్ట పరిస్థితులలో రక్షణ వలయంలాగా తల్లితండ్రులు ఉండాలి కాని పిల్లలని కూడా వాటి యొక్క పరిణామాలను తెలుసుకోగలిగే అవకా శాన్ని,తెలివిని పెంపొందించుకోని వ్వాలి. ఇక్కడ సాధారణంగా తల్లిదండ్రులు ఎందుకు, ఎలా పిల్లలని గారాబం చేస్తారో 5 పాయింట్లలో చెపుతున్నాం.

1. వివాదానికి దూరంగా ఉండటం చాలామంది తల్లితం డ్రులు పిల్లలతో వాదనలు పెంచుకోవటం కన్నా వారి కోరికలని తీర్చటం సులభం అనుకుంటారు, ఫలి తంగా పిల్లలు తల్లి తండ్రులను అలుసుగా తీసుకుంటు న్నారు. ఈ విషయం చాలామంది తల్లితండ్రులలో చూస్తున్నాము. వారు పిల్లల పట్ల కఠినంగా ఉండటానికి ఇష్టపడరు.

2. స్కూల్ పని ఒక వంక స్కూల్ హోం వర్క్ సాకుతో చాలా మంది పిల్లలు ఇంట్లో వారి బాధ్యతలనుండి తప్పించుకుం టున్నారు ఎందుకంటే తల్లితండ్రులు చదువుకి సంబంధిం చిన విషయాలపట్ల చాలా శ్రద్ధ చూపిస్తారు. 3. పిల్లలని తమ స్నేహితులలాగా చూడటం కొంతమంది తల్లి తండ్రులు తమ పిల్లలని, అధికారికంగా కాకుండా స్నేహి తులలాగా ఉండాలన్న ప్రయత్నంలో చాలా గారాబం చేస్తారు. 4. నిత్యకృత్యాలు లేదా పరిమితులు లేవు చాలామంది తల్లితండ్రులకు పిల్లలని పెంచటంలో ప్రణాళిక లేకపోవ టం ఒక లోపంగా ఉంటున్నది.

దీనితో, వారి సంసారం లోనే క్రమశిక్షణ లేకపోవటం వలన పిల్లలు కూడా క్రమశిక్ష ణారాహిత్యంగా తయారవుతున్నారు. 5. టెక్నాలజీ పేరుతొ పిల్లలకి బహుమతులు ఈ రోజుల్లో చిన్నవాళ్లకి చిన్న వయస్సున్న పిల్లలకి కూడా మొబైల్ ఫోన్ ఉంటున్నది ఎందుకంటే వారి తల్లితండ్రులను అడిగి, అలిగి మరీ తీసుకుంటున్నారు. కాని ఇది మంచిది కాదు.

# ఇలా చేస్తే.. సంతోషం మీవెంటే..

సంతోషం, కోపం, బాధ, ఆందోళన వంటి అనేక భావనలు మనలో సహజంగా కలుగుతాయి. వీటన్నింటికీ మన మెదడులోని రసాయనాలే కారణం. ఈ విషయం శాస్త్రీయంగా నిరూపణ అయిన అంశం. మెదడులో విడుదలయ్యే నాడీ రసాయనాల వల్లే సంతోషం కలుగుతుంది కాబట్టి ఈ రసాయనాలను అదుపులో పెట్టుకుంటే ఎక్కువ ఆనందంగా ఉండొచ్చనేది శాస్త్రవేత్తల మాట. మన చుట్టూ ఉండే పరిస్థితులు, జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులు వంటివి ఒత్తిడికి గురిచేస్తాయి. ఫలితంగా ఆనందం దూరమవుతుంది. మరి ఇలాంటి సందర్భాల్లో మెదడులో హ్యాపీ కెమికల్స్ విడుదలయ్యేలా చూసుకుంటే మళ్లీ సంతోషాన్ని తిరిగి పొందవచ్చు. ఆనందాన్నిచ్చే రసాయనాలు విడుదలయ్యేందుకు ఏం చేయాలో.. దీనివల్ల సంతోషాన్ని ఎలా పొందాలో తెలుసుకుందాం..

**చల్లని నీటితో..** ఇది రోజూ క్రమం తప్పకుండా చేసేపనే. చల్లని నీరు తీసుకుని కాస్త ముఖంపై చల్లుకోండి. దీనివల్ల గుండె వేగం తగ్గి, వేగస్ అనే ఓ కీలకమైన నాడీ సంబంధిత నరం ఉత్తేజితమవుతుంది. ఫలితంగా గుండె పనితీరు మెరుగుపడుతుంది. కండరాలు ఎక్కువగా ఆక్సిజన్‌ను వినియోగించు కుంటాయి. వేగస్ ఉత్తేజితమైతే జీర్ణవ్యవస్థ కూడా బాగా పనిచేస్తుంది. మన మూడ్‌ని, ఆలోచనల్ని మార్చేందుకు పరోక్షంగా ఈ ప్రక్రియ తోడ్పడుతుంది.

**సన్నిహితులతో మమేకం..**మూడ్ బాగోలేనప్పుడు ఒంటరిగా, ఒకే ప్లేస్‌లో ఉండడం మంచిది కాదు. వీలైనంత వరకు మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో గడిపేందుకు ప్రయత్నించండి. లేదా ఏదైనా బుక్‌స్టోర్, కాఫీ షాప్, షాపింగ్ కాంప్లెక్స్ వంటి పబ్లిక్ ప్లేసెస్‌కు వెళ్లండి. అక్కడి వారితో సంభాషించండి. ఇలా ఇతరులతో సరదాగా మాట్లాడడం, ఎంజాయ్ చేయడం వల్ల ఆక్సీటోసిన్ విడుదలవుతుంది. దీంతోపాటు సెరటోనిన్ కూడా మెరుగుపడుతుంది. ఈ రెండు రసాయనాలు ఉత్సాహాన్ని కలిగించేవే. అందువల్ల ఇతరులతో సన్నిహితంగా మెదలడం వల్ల మెదడుకు ఈ రసాయనాల వల్ల కొత్త శక్తి లభిస్తుంది. కేవలం తోటివారితో మాట్లాడడం మాత్రమే కాదు. గార్డెనింగ్, డ్రాయింగ్, మ్యూజిక్ వినడం వంటి పనులు కూడా చురుకుదనాన్ని కలిగిస్తాయి.

**చిరునవ్వు..** సంతోషంగా ఉన్నప్పుడే నవ్వగలుగుతాం అనేది సత్యమే. కానీ నవ్వడం వల్ల కూడా సంతోషం కలుగుతుందనే విషయాన్ని గుర్తించాలి. వీలైనంత వరకు నవ్వుతూ ఉండడానికి ప్రయత్నించండి. చిరునవ్వు అయినా, బిగ్గరగా నవ్వినా సంతోషం కలుగుతుంది. కృత్రిమంగా నవ్వినా, సహజంగా నవ్వినా మెదడులో కలిగే స్పందనలు దాదాపు ఒకేలా ఉంటాయి. అందువల్ల ఒత్తిడి ఎక్కువైనప్పుడు, ఆనందాన్ని కోరుకున్నప్పుడు నవ్వడానికి ప్రయత్నించండి. దీనివల్ల మెదడులో సంతోషాన్ని కలిగించే రసాయనాలు విడుదలవుతాయి. దీంతో మీరు ఆనందంగా ఉండగలుగుతారు.

**సూర్యకాంతితో చురుకుదనం..**

వీలున్నంత వరకు సూర్యోదయం, సూర్యాస్తమయం సమయంలో ఆరుబయట తిరగండి. లేదా ఆఫీస్ వేళల్లో కాస్త సూర్యకాంతి పడేలా చూసుకోండి. అలాగని ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయట తిరగకూడదు. సూర్యకాంతి మెదడులో సెరటోనిన్ అనే రసాయనం విడుదలయ్యేలా ప్రేరేపిస్తుంది. ఇది మెదడుకు మంచి శక్తినిస్తూ, మనల్ని ఉత్సాహంగా ఉంచుతుంది. శరీరంలో మెలటోనిన్ విడుదలయ్యేలా కూడా సూర్యకాంతి తోడ్పడుతుంది. ఇది మంచి నిద్రను అందిస్తుంది.




**ఆం**ధ్రప్రదేశ్ రాష్ట్రం, అనంతపురం జిల్లాకు చెందిన ఒక చారిత్రక పట్టణమే లేపాక్షి.. ఇది బెంగళూరుకు 120 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. హైదరాబాదు, బెంగళూరు రోడ్డుకు ఎడమవైపు నుంచి 16 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఈ లేపాక్షి ఊరిలోకి ప్రవేశించగానే అతిపెద్ద ఏకశిల నంది విగ్రహం ఠీవిగా కూర్చున్న భంగిమలో మనకు ఆహ్వానం పలుకుతుంది. పురాతత్వశాఖవారి లెక్కల ప్రకారం ఈ లేపాక్షి బసవన్న 8.1 మీటర్ల పొడవు, నాలుగున్నర మీటర్ల ఎత్తుతో మహా లింగానికి ఎదురుగా ఉంటుంది. ఇది భారతదేశంలోనే అతిపెద్ద నంది శిల్పంగా పేరుగాంచింది. తంజావూరు బృహదీశ్వరాలయం, మైసూరులోని చాముండి హిల్ బెంగళూరులోని బసవన్న గుడిలలో ఉండే నంది విగ్రహాలకంటే లేపాక్షి విగ్రహమే పెద్దది. మంచి ఆరోగ్యంతో ఉండే చక్కటి కోడెగిత్త విగ్రహమే లేపాక్షి. గంటలు, లోహపు బిళ్లలతో కూడిన పట్టీలు మొదలైన ఎన్నో అలంకరణలు ఉన్నప్పటికీ, ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది మాత్రం నంది మెడలో కనిపించే రెండు గరుడ పక్షులు, వాటి ముక్కుల్లో వేలాడే ఏనుగులే. అది ఆ పక్షుల శక్తిని, పరిమాణాన్ని సూచిస్తుంది.

అలాగే నంది కుడి ఎడమపక్కలలో నృసింహస్వామి ముఖం చెక్కబడి ఉంటుంది. విగ్రహం కుడివైపున నిలబడి నంది దృష్టిలోంచి చూస్తే వీరభద్రాలయంలోని నాగరాజు ఏడు పడగల విగ్రహం కొంత స్పష్టతతో కనిపిస్తుంది. విజయనగర రాజులకాలంలో నిర్మించబడిన వీరభద్రాలయం గోడలమీద, పైకప్పుమీద అనేక కుడ్య చిత్రాలు మనోహరంగా వ్రాయబడి ఉన్నాయి. ఇక్కడి ముఖ్య విశేషమే లేపాక్షి బసవన్న. వీరభద్రాలయం కూర్మశిల అనే కొండమీద నిర్మించబడింది. కొండ ఆకారం తాబేలు రూపంలో ఉండటంవల్ల దీనికి ఆ పేరు వచ్చింది. విజయనగర ప్రభువుల కాలంలో లేపాక్షి పెద్ద వాణిజ్య కేంద్రంగానూ, యాత్రాస్థలంగానూ విలసిల్లింది. అచ్యుతదేవరాయలు విజయనగర సామ్రాజ్యాన్ని క్రీ.శ. 1530 నుంచి క్రీ.శ. 1542 వరకూ పరిపాలించాడు. ఈయన కాలంలో వీరభద్రాలయ నిర్మాణం జరిగినట్లుగా, ఆలయ గోడల్లోని రాతలు ధృవపరుస్తున్నాయి.

ఇక లేపాక్షికి ఆపేరెలా వచ్చిందంటే.. సీతమ్మ తల్లిని రావణుడు చెరబట్టి తీసుకెళ్తుంటే, ఆమెను కాపాడబోయి గాయపడ్డ జటాయువును శ్రీరామచంద్రుడు లే పక్షి అని పిలిస్తే, జటాయువు లేచి నిలుచుందని, అందుకే ఈ స్థలానికి లేపాక్షి అనే పేరు వచ్చిందని చెబుతుంటారు. మరో కథ ప్రకారం చూస్తే.. అచ్యుతరాయలు కోశాధికారి విరూపణ్ణ రాజు అనుమతి లేకుండా ప్రభుత్వ ధనంతో ఆయల నిర్మాణం చేపట్టారు. నిర్మాణం చాలావరకూ పూర్తయి, కల్యాణ మంటపం నిర్మాణం జరుగుతున్న సమయంలో రాజుగారికి ఈ విషయాన్ని విరూపణ్ణ వ్యతిరేకులు చేరవేశారు. దీంతో విరూపణ్ణ ముందుగానే రాజు విధించబోయే శిక్షను తనకు తానుగా విధించుకుని రెండు కళ్ళనూ తీసివేసి కల్యాణ మంటపం దక్షిణమున ఉండే గోడకు విసిరి కొట్టాడట. అలా కళ్లు విసిరికొట్టిన ఆనవాళ్ళుగా అక్కడి గోడపైనుండే ఎర్రటి గుర్తులను స్థానికులు చూపుతుంటారు కూడా. అలా లోప అక్షి (కళ్లులేని) అనే పదాల ద్వారా ఏర్పడిందే లేపాక్షి అని చెబుతారు.

లేపాక్షికి 200 కిలోమీటర్ల దూరంలో మధ్యయుగాలనాటి నిర్మాణ కళతోకూడిన ఒక పురాతన శివాలయం నెలకొని ఉంది. ఆ ఆలయంలో దాదాపు ముప్ఫై అడుగుల ఎత్తు ఉండే శివలింగాన్ని పెద్ద పాము చుట్టుకుని ఉన్నట్లుగా ఉండే శివలింగం ఉంటుంది. ఇంకా ఈ ఆలయంలో చక్కటి చాతుర్యంతో కూడిన స్తంభాలు, మండపాలు, అనేక శివలింగాలు ఉంటాయి. ఈ ఆలయంలో ఇప్పటికీ పూజలు నిర్వహిస్తుంటారు కూడా.

లేపాక్షికి వెళ్లాలంటే.. హిందూపురం నుండి ప్రతి గంటకు బస్సులు ఉన్నాయి. ఇక వసతి విషయానికి వస్తే, అక్కడో టూరిస్టు గెస్ట్‌హౌస్ ఉంది. ఇదిలాఉంటే.. లేపాక్షి వీరభద్ర ఆలయంలోని శిల్పాలలో ఎక్కువభాగం పాక్షికంగా దెబ్బతిని కనిపిస్తాయి. ఈ విషయంలో పెద్దగా జాగ్రత్తలేవీ తీసుకున్న ఆనవాళ్లు కనిపించవు. ఇకనైనా ఏపీ టూరిజం శాఖవారు మేల్కొని లేపాక్షి శిల్ప, చిత్ర సంపదలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ను అభినందించిన ఉప ముఖ్యమంత్రి ధర్మాన







సీతమ్మధార : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మరియు రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ శుక్రవారం ఉదయం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త మరియు నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు గృహానికి విచ్చేసి ఆయనను అభినందించారు. అనంతరం కె కె రాజు ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ ను శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేడాడ తిలక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్ట కర్ణాల చైర్ పర్సన్ కంటి మహంతి అనూష శశిధర్ పట్నాయక్,14 వార్డ్ కార్పొరేటర్ కఠారి అనిల్ కుమార్ రాజు, విశాఖపట్నం పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షుడు కరణం కృష్ణ,, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్ట కర్ణాల సంఘం అధ్యక్షులు ఎస్.ఎన్.కె మహంతి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి నంబాల రాజేష్ కుమార్, చొక్కాకుల రామకృష్ణ, పాల్గొన్నారు.



నెడ్ క్యాప్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు నివాసానికి చేరుకుని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న రాష్ట్ర పాడి మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, చిత్రంలో గ్రేటర్ విశాఖ 14 వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు, యూత్ లీడర్ నంబర్ రాజేష్ కుమార్, రంజిత్ ప్రాపర్టీస్ అండర్ డెవలపర్స్ అధినేత అన్నెపు రంజిత్ కుమార్ తదితరులు

## ఏపీలో 11మంది డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

### సీఎస్ ఆదిత్యనాథ్ దాస్



విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో 11మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ సీఎస్ ఆదిత్యనాథ్ దాస్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొవ్వూరు ఆర్డీఓగా ఈ మురళి, అమలాపురం ఆర్డీవో గా వసంతరాయుడు, గురజాల ఆర్డీవోగా పార్థసారథి, శ్రీశైలం దేవస్థానం ఈవోగా ఎస్ లవన్న ను బదిలీ చేశారు. ఈ ఆదేశాలు వెంటనే అమలులోకి వస్తాయని సీఎస్ ఆదిత్య నాథ్ దాస్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

## ముఖేష్ కుమార్ మీనాకు వీడ్కోలు పలికిన ఏపీ గవర్నర్



విజయవాడ: రాష్ట్రంలో నూతన రాజ్ భవన్ ఏర్పాటు సమయంలో తొలి కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ముఖేష్ కుమార్ మీనా ఎంతో శ్రమించి మంచి పనితీరుతో అనతి కాలంలోనే రాజ్ భవన్ ప్రాంగణానికి సర్వహంగులు సమకూర్చారని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మాననీయ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. ప్రస్తుతం గవర్నర్ కార్యదర్శిగా ఉన్న ముఖేష్ కుమార్ మీనా పరిశ్రమల శాఖ(ఆహార శుద్ధి) కార్యదర్శిగా, గవర్నర్ ఎడిసి ఎస్ వి మాధవరెడ్డి విజిలెన్స్ విభాగంలో అదనపు ఎస్పిగా బదిలీ అయిన నేపథ్యంలో గౌరవ గవర్నర్ వారికి ఘనంగా వీడ్కోలు పలికారు.(చదవండి: అఫ్గానిస్తాన్ నుంచి స్వదేశానికి చేరుకున్న తెలుగు జవాన్)

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. ముఖేష్ కుమార్ మీనా విశ్వసనీయమైన, సమర్ధవంతమైన అధికారి అని, రాజ్ భవన్ వ్యవస్థను తీర్చిదిద్దటంలో మంచి పనితీరును చూపారని, రోజువారీ కార్యాలయ వ్యవహారాలలో సైతం ఎప్పుడు ఎలాంటి అసౌకర్యం తనకు కలగలేదని అన్నారు. నూతన శాఖ విషయంలోనూ మీనాపై ప్రభుత్వం ఎంతో ముఖ్యమైన భాధ్యతలను ఉంచిందని, అక్కడ కూడా విజయాన్ని సాధిస్తారన్న నమ్మకం తనకుందని హరిచందన్ అన్నారు.

అదే క్రమంలో వ్యక్తిగత భద్రత, అధికారిక కార్యక్రమాలతో సహా విభిన్న అంశాలను మాధవ రెడ్డి చాలా జాగ్రత్తగా నిర్వహించారని గవర్నర్ ప్రస్తుతించారు. మీనా, మాధవ రెడ్డిలు రాజ్ భవన్ ను వీడుతున్నప్పటికీ ప్రభుత్వం అప్పగించిన అతి ముఖ్యమైన పనుల నిర్వహణకు వెళుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

రాజ్ భవన్ అధికారులు, సిబ్బందిని తన కుటుంబ సభ్యులుగానే తాను భావిస్తానని, వారిలో ఎవరికి ఏ సమయంలో ఆపద ఎదురైనా తగిన స్పందన కనబరచాలని తాను ఉన్నతాధి కారులను ఆదేశిస్తూ ఉంటానని గవర్నర్ అన్నారు.

## ఐపీఎల్ 2021 అసలు సినిమా ఇంకా మిగిలే ఉంది

ఇంటర్నెట్‌డెస్క్: ఐపీఎల్ 2021 సీజన్ రెండోభాగం మరో నెల రోజుల్లో ప్రారంభంకానుంది. ఈ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ సారథి మహేంద్రసింగ్ ధోనీ అందుకు సంబంధించిన ఓ ప్రమోషనల్ వీడియోలో అదరగొట్టాడు. అసలు సినిమా ఇంకా మిగిలే ఉందని పేర్కొంటూ ఓ బాలీవుడ్ సినిమా డైలాగ్‌తో కూడిన ప్రచార చిత్రంలో సరికొత్త అవతారంలో కనువిందు చేశాడు. ఐపీఎల్ నిర్వాహకులు కొద్దిసేపటి క్రితమే ఆ వీడియోను తమ అధికారిక ట్విటర్‌లో అభిమానులతో పంచుకున్నారు. సెప్టెంబర్‌లో ప్రారంభమయ్యే మిగిలిన 14వ సీజన్‌లో.. డ్రామా, సస్పెన్స్, క్లైమాక్స్‌తో పాటు హెలికాప్టర్ టేకాఫ్ కూడా ఉంటుందంటూ అందులో పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా, బయోబుడగలో పలువురు ఆటగాళ్లు కరోనా బారిన పడటంతో ఈ ఏడాది ఐపీఎల్ మే 4న ఐపీఎల్ టోర్నీని నిరవధికంగా వాయిదా వేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బీసీసీఐ, ఐపీఎల్ నిర్వాహకులు మళ్లీ సెప్టెంబర్‌లో మిగిలిన సీజన్‌ను పూర్తి చేయాలని భావించారు. దాంతో గతేడాది నిర్వహించిన యూఏఈలోనే ఇప్పుడు కూడా మెగా టీ20 లీగ్‌ను కొనసాగించాలని చూస్తున్నారు. మరోవైపు ఈ సీజన్ అర్ధాంతరంగా నిలిచిపోయేసరికి దిల్లీ క్యాపిటల్స్ అందరికన్నా ముందుంది. ఆడిన 8 మ్యాచ్‌ల్లో 6 విజయాలతో అగ్రస్థానంలో నిలిచింది. అలాగే చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చెరో 5 విజయాలతో రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. డిఫెండింగ్ ఛాంపియన్స్ ముంబయి ఇండియన్స్ 4 విజయాలతో నాలుగో స్థానంలో నిలిచింది. దాంతో మిగిలిన సీజన్‌లోనూ ఈ జట్లు ఇలాగే మంచి విజయాలు సాధిస్తే ప్లేఆఫ్స్‌కు చేరుకునే అవకాశాలు ఉన్నాయి.

# అప్పన్న ఆలయంలో వైభవంగా శ్రావణ వరలక్ష్మీ వ్రతాలు

## ప్రత్యేక ఆకర్షణగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు







సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గల శ్రీ సింహావల్లి తాయారు అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా భక్తులు లక్ష కుంకుమార్చనలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం స్వీకరించారు ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని అమ్మవారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

ఈ సందర్భంగా సింహగిరి పై పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు నృత్య సేవలో భాగంగా గాలిగొపురం పక్కన గల సాంస్కృతిక కాలం వేదికపై ఉదయం 10 గంటల నుండీ శ్రీ కృష్ణ నృత్య భారతీ విద్యార్థుల నరసింహా అవతార కథ ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా కళా కారులకు ఆర్ జే సీ ఆజాద్ జీ వీ ఎం సీ కమిషనర్ సృజన స్వామి వారి చిత్రపటాలుప్రసాదాలతో సత్కరించారు. అనంతరం సాయంత్రం అమ్మవారిని శ్రావణ మాస తిరువీధి కార్యక్రమం నిర్వహించారు.

## ప్రపంచ దేశాల్లో డెల్టా వేరియంట్ల విజృంభణ

దిల్లీ: డెల్టా వేరియంట్ల విజృంభణతో పలు ప్రపంచ దేశాల్లో వైరస్ మళ్లీ ఉగ్రరూపం దాలుస్తోంది. వ్యాక్సినేషన్ ముమ్మరంగా సాగుతున్నప్పటికీ.. కొత్త కేసులు భారీగా నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అమెరికాలో కొద్దిరోజులుగా ఒకటిన్నర లక్షలకుపైగా కొత్త కేసులు నమోదయ్యాయి. కేసుల పెరుగుదలతో పలు దేశాలు అప్రమత్తం అవుతున్నాయి. జపాన్‌లోని కీలక ప్రాంతాల్లో ఎమర్జెన్సీ విధించగా, ఆస్ట్రేలియాలోని సిడ్నీలో సెప్టెంబర్ చివరి వరకూ లాక్‌డౌన్ పొడిగించారు.

ప్రపంచవ్యాప్తంగా గురువారం ఒక్కరోజే ఏకంగా 7.23 లక్షల మందికి వైరస్ సోకింది. దాదాపు 11వేల మంది ప్రాణాలు కోల్పోయారు. అగ్రరాజ్యం అమెరికాలో వైరస్ ఉద్ధృతి మరింత తీవ్రంగా ఉంది. డెల్టా వేరియంట్లతో వైరస్‌ల బారిన పడుతున్నవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. అమెరికాలో గురువారం ఒక్కరోజే 1.54 లక్షల మందికి పాజిటివ్‌గా తేలింది. 967 మంది ప్రాణాలు కోల్పోయారు. అమెరికాలో మొత్తం కేసుల సంఖ్య 3.82 లక్షలకు చేరింది.

జపాన్‌లోనూ కొవిడ్ ఉగ్రరూపం దాలుస్తోంది. గతవారం సగటున రోజుకు 20వేల కొత్త కేసులు నమోదయ్యాయి. దీంతో వైరస్ కట్టడి కోసం జపాన్ ప్రభుత్వం పలు ప్రాంతాల్లో ఎమర్జెన్సీ విధించింది.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com